AKANDA BHOOMI

RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య

సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 229 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 30-09-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



రెండు గంటలు సలహా ఇచ్చి రూ. 11 కోట్లు తీసుకున్నా



స్థానిక సమరానికి బీజేపీ సై..

## పవన్‌ను చూస్తే బాలయ్యకు కడుపుమంట.. చిరంజీవి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా



▶▶పవన్ ను చూస్తే హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కడుపుమంటగా ఉంటోందని, సీఎంతో సమానంగా.. డిప్యూటీ సీఎం పదవిలో ఉండటాన్ని చూసి తట్టుకోలేకపోతున్నారని వైసీపీ మాజీమంత్రి పేర్ని నాని ఘాటు విమర్శలు చేశారు. మిగతా 2లో

# ఇదేనా పద్ధతి

పితాని, బూర్ల ఆంజనేయులుపైనా అసహనం

పీసీబీ చైర్మన్ లక్ష్యంగా బొండా ఉమా ఆరోపణలపై ఆగ్రహం

కామినేని, బాలకృష్ణ సంవాదం జరగాల్సింది కాదనే అభిప్రాయం

మంత్రి పయ్యావుల, చీఫ్ విప్, విప్‌లు చూసుకోవాలి కదా అని ప్రశ్న

చాంబర్‌లో మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలతో సీఎం భేటీ

కొంత మంది ఎమ్మెల్యేలు పార్టీ లైన్ దాటి మాట్లాడుతున్నారు. వ్యక్తిగత అజెండాలు పెట్టుకుని మాట్లాడటం సరైన పద్ధతి కాదు. అసెంబ్లీని పైరవీలకు వేదికగా చేసుకోవడం సరైన విధానం కాదు!

అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ఏం మాట్లాడాలనే విషయాన్ని విప్‌లు, మంత్రులు చూసుకోవాలి కదా!

అక్రమ నిర్బంధాలు, అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తే మనకూ, వైసీపీకీ మధ్య తేడా ఏమిటి?

### సభలో పలువురు ఎమ్మెల్యేల తీరుపై సీఎం ఆగ్రహం

### వ్యక్తిగత అజెండా, మంత్రులు లక్ష్యంగా వ్యాఖ్యలా?

### బొజ్జల సుధీర్ రెడ్డి 'లెటర్‌ప్యాడ్' వ్యాఖ్యలపై క్లాస్

శాసనసభలో 'ప్రతిపక్షం' లేని మాట నిజం! అధికార పార్టీ సభ్యులే ప్రతిపక్షపాత్ర పోషిస్తూ... ప్రజా సమస్యలను లేవనెత్తుతుండటమూ నిజం! కానీ... కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు మరింత 'స్వేచ్ఛ' మిగతా 2లో



## చైర్మన్‌ను ఎప్పుడూ గౌరవస్తాం.



❖విరామం ఏపీ శాసనమండలి సమావేశాలు తిరిగి ప్రారంభమయ్యాయి.

❖ఈ సందర్భంగా ప్రొటోకాల్ వివాదంపై చర్చించిన అంశాలను శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సభలో వివరించారు.

❖'మా స్కూలే డిఫరెంట్ స్కూల్.. మా స్కూల్‌లో ట్రైనింగే డిఫరెంట్. మిగతా 2లో

## గాజాలో హమాస్‌ను అంతం చేస్తాం

నిరసనలు, వాకౌట్‌ల మధ్య ఐరాసలో నెతన్యాహు ప్రసంగం

గాజాలో హమాస్‌ను అంతం చేస్తామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు పునరుద్ఘాటించారు.



వాషింగ్టన్: గాజాలో హమాస్‌ను అంతం చేస్తామని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు పునరుద్ఘాటించారు.ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభలో శుక్రవారం విమర్శకులు, నిరసనకారులు తనను చుట్టుముట్టినా ఏమాత్రం తొణక్కుండా ఆయన ప్రసంగించారు. మిగతా 2లో

## త్వరలోనే గాజాపై ఒప్పందం - ట్రంప్

గాజా యుద్ధాన్ని త్వరలోనే ముగించి, బందీలను తిరిగి వెనక్కి తీసుకువస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.



గాజా యుద్ధాన్ని త్వరలోనే ముగించి, బందీలను తిరిగి వెనక్కి తీసుకువస్తామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు.ఇందుకు సంబంధించిన ఒప్పందం త్వరలోనే పూర్తి కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మిగతా 2లో

ఏపీ

### మైక్రోబ్రూవరీల ఆలోచన మానుకో.. రేవంత్ రెడ్డి

## నువ్వు ఓ యూ టర్న్ సీఎం

ఇది దుర్మార్గం, క్రిమినల్ నెగ్లిజెన్స్.. సీఎంపై మాజీ మంత్రి హరీశ్‌రావు ఫైర్

రాష్ట్రంలో భారీ కురుస్తున్న నేపథ్యంలోనే బురద రాజకీయాలు మాని.. వరద బాధితులను ఆరుకోవాలని బీఆర్ఎస్ ముఖ్య నేత, మాజీ మంత్రి హరీశ్ రావు , సీఎం రేవంత్ రెడ్డి పై ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి పాలన నిర్లక్ష్యం వల్లే హైదరాబాద్ జల దిగ్బంధంలో చిక్కుకుందని ధ్వజమెత్తారు.



రాష్ట్రంలో భారీ కురుస్తున్న నేపథ్యం లోనే బురద రాజకీయాలు మాని.. వరద బాధితులను ఆరుకోవాలని బీఆర్ఎస్ ముఖ్య నేత, మాజీ మంత్రి హరీశ్ రావు , సీఎం రేవంత్ రెడ్డి పై ఫైర్ అయ్యారు.ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ' వేదికగా ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి పాలన నిర్లక్ష్యం వల్లే ఇవాళ హైదరాబాద్ జల దిగ్బంధంలో చిక్కుకుందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో తీవ్ర వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ ముందస్తుగా చెప్పినా ప్రభుత్వం అప్రమత్తంగా లేదన్నారు. ఎలాంటి ముందస్తు చర్యలకు ఉపక్రమించక లేదని, మిగతా 2లో

### విద్యార్థులకు ప్రతి నెలా

# రూ.2 వేలు

టాటా టెక్నాలజీస్ వారి సహకారంతో ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దారు.

నేటి యుగంలో ఉద్యోగం కావాలంటే నైపుణ్యం తప్పనిసరి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

ఆయన మేడ్చల్ జిల్లా మల్లేపల్లి ఐటీఐ ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించారు.

అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటీసీలను వర్చువల్‌గా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.

తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 2034 నాటికి ఇక ట్రిలియన్ డాలర్ల ఎకానమీ.. 2047కు మూడు మిలియన్ ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరాలని ఆకాంక్షించారు.

దేశంలో రెండున్న శాతంగా ఉన్న మనం 5 శాతం జీడీపీని దేశానికి అందజేస్తున్నామని అన్నారు.

రాబోయే రోజుల్లో 5 శాతం జీడీపీని 10 శాతానికి పెంచేందుకు తెలంగాణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

### ఉద్యోగాలు రాక వ్యసనాలు..

### గేట్లు ఎత్తేయడంతో మూసీ ఉగ్రరూపం దాల్చింది.

### ఎవరూ ఆందోళన చెందొద్దు

### గంజాయి కేసులు పెరుగుతున్నాయి..

నేటి యుగంలో ఉద్యోగం కావాలంటే నైపుణ్యం తప్పనిసరి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన మేడ్చల్ జిల్లా మల్లేపల్లి ఐటీఐ



ప్రాంగణంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్‌ను ప్రారంభించారు.టాటా టెక్నాలజీస్ వారి సహకారంతో మిగతా 2లో


## అశోక్‌కుమార్ దీక్ష విరమణ కాదు.. ఆరంభమే



❄ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు.

❄జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, 2 లక్షల నోటిఫికేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ 13రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తూ ఉస్మానియా ఆస్పత్రిలో కిత్స పొందుతున్న అశోక్ అకాడమీ చైర్మన్ అశోక్ కుమార్‌ను ఆర్.కృష్ణయ్య, బీసీ నేత గుజ్జ కృష్ణ, నిరుద్యోగి అస్మాబేగంతో పాటు పలువురు నిరుద్యోగ అభ్యర్థులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు. మిగతా 2లో

## డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రాభివృద్ధి



⌘'ఇప్పటివరకు మా ప్రభుత్వం దేశవ్యాప్తంగా నాలుగు కోట్లకు పైగా పక్కా ఇళ్లను నిర్మించింది.

⌘ఒడిశాలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, అతని బృందం అభివృద్ధి కోసం పాటుపడుతోంది


ఝార్సుగూడ: 'ఇప్పటివరకు మా ప్రభుత్వం దేశవ్యాప్తంగా నాలుగు కోట్లకు పైగా పక్కా ఇళ్లను నిర్మించింది. మిగతా 2లో

## కాఫీ గోలతో విలువైన ప్రశ్నలు రాకుండా చేశారు

### సభ్యురాలి హ్యాండ్ బ్యాగ్ తనిఖీ చేయటం ప్రోటోకాలా'

ఏపీ శాసనమండలిలో కాఫీ రగడపై మహిళ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందించారు.

కాఫీ, టీల కోసం మండలిలో వైసీపీ దెబ్బలాడటం దౌర్భాగ్యమని మండిపడ్డారు.



ఏపీ శాసనమండలిలో కాఫీ రగడపై మహిళ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందించారు. కాఫీ, టీల కోసం మిగతా 2లో

## 'డిజిటల్ బుక్‌లో ఫిర్యాదులు, వీడియోలు రికార్డ్ అవుతున్నాయి'

### ప్రతీ వైఎస్సార్‌సీపీ కార్యకర్త అప్రమత్తంగా ఉండాలి

ఏపీలో చంద్రబాబు అన్యాయ పాలన చేస్తున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి.

ఓట్లను తొలగించడం, వ్యవస్థలను మేనేజ్ చేయడం చంద్రబాబుకు తెలుసు.



ఏపీలో చంద్రబాబు అన్యాయ పాలన చేస్తున్నారని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి. ఓట్లను తొలగించడం, మిగతా 2లో

## గాజాలో హమాస్‌ను అంతం చేస్తాం

పాశ్చాత్యదేశాల నేతలు ఒత్తిడికి తలొగ్గి వెనక్కి తగ్గి ఉండొచ్చని, ఇజ్రాయెల్ మాత్రం అలా చేయదని స్పష్టంచేశారు. పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తిస్తూ పలు దేశాలు తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఆ నిర్ణయం ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తుందన్నారు.ప్రసంగించడానికి ఆయన లేచిన వెంటనే అనేక దేశాల ప్రతినిధులు సభ నుంచి వాకౌట్ చేశారు. ఇజ్రాయెల్ మిత్రదేశమైన అమెరికా ప్రతినిధి బృందం మాత్రం ఆయనకు గట్టిగా మద్దతు పలికింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌పై నెతన్యాహు ప్రశంసల వర్షం కురిపించారు. పశ్చిమాసియాలో చేపట్టిన రాజకీయ, సైనిక చర్యల్లో తన ప్రధాన మిత్రుడు ట్రంప్ అంటూ కొనియాడారు.ఐక్యరాజ్యసమితి సాధారణ సభ లో ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహు ప్రసంగించేందుకు సిద్ధమైన వేళ..అనేక దేశాలకు చెందిన ప్రతినిధులు వాకౌట్ చేశారు. నెతన్యాహు ప్రసంగాన్ని నిరసిస్తూ వారంతా వెళ్లిపోవడంతో సభలో అనేక సీట్లు ఖాళీగా దర్శనమిచ్చాయి.

## త్వరలోనే గాజాపై ఒప్పందం - ట్రంప్

న్యూయార్క్‌లోని రైడర్ కప్ గోల్ఫ్ టోర్నమెంట్‌లో పాల్గొనేందుకు బయలుదేరే ముందు వైట్‌హౌస్‌లో మీడియాతో మాట్లాడారు. అయితే, ఒప్పందం పూర్తి వివరాలు మాత్రం వెల్లడించలేదు.“గాజాపై ఒప్పందం కుదిరేలా కనిపిస్తోంది. బందీలను తిరిగి తీసుకువచ్చే ఒప్పందం అది. ఇది యుద్ధాన్ని ముగించే ఒప్పందం అవుతుంది” అని డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఐరాస సమావేశాలు జరుగుతున్న వేళ.. పశ్చిమాసియాలో శాంతిస్థాపన కోసం అమెరికా 21-పాయింట్లతో ఓ ప్రతిపాదిత ప్రణాళిక రూపొందించింది. దీన్ని సౌదీ అరేబియా, యూఏఈ, ఖతర్, ఈజిప్టు, జోర్డాన్, తుర్కియే, ఇండోనేసియా, పాకిస్థాన్ దేశాల అధికారులకు పంపించినట్లు అమెరికా వర్గాలు వెల్లడించాయి. ఈ క్రమంలోనే గాజా ఒప్పందంపై ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయిమరోవైపు ఐరాసలో ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రసంగిస్తూ.. హమాస్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ఆపరేషన్ తప్పకుండా పూర్తి చేస్తామన్నారు. ఇటీవల పాలస్తీనాను ప్రత్యేక దేశంగా గుర్తించడంపై అసంతృప్తి వ్యక్తం చేశార. పాశ్చాత్య నేతలు ఒత్తిడికి గురై ఉండవచ్చేమో కానీ, ఇజ్రాయెల్ మాత్రం వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నారు.

## అశోక్‌కుమార్ దీక్ష విరమణ కాదు.. ఆరంభమే

హైదరాబాద్: ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య అన్నారు. జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, 2 లక్షల నోటిఫికేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేస్తూ 13రోజులుగా ఆమరణ నిరాహారదీక్ష చేస్తూ ఉస్మానియా ఆస్పత్రిలో కిత్స పొందుతున్న అశోక్ అకాడమీ చైర్మన్ అశోక్ కుమార్‌ను ఆర్.కృష్ణయ్య, బీసీ నేత గుజ్జ కృష్ణ, నిరుద్యోగి అస్మాబేగంతో పాటు పలువురు నిరుద్యోగ అభ్యర్థులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పరామర్శించారు.అనంతరం కొబ్బరినీళ్ళు ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ, ఉపాధ్యాయ, పోలీస్, విద్యుత్, అన్ని విభాగాల్లో ఖాళీలను భర్తీ చేయాలన్నారు. కొత్తగా గ్రూప్-1,2,3 నోటిఫికేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు.లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ అభ్యర్థులతో కలిసి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వివిధ సం ఘాల ప్రతినిధులు చిరంజీవులు, నీల వెంకట్, చెరుకు మణికంఠ, రాజు పాల్గొన్నారు.

## డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రాభివృద్ధి

ఒడిశాలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మార్ఝీ, అతని బృందం అభివృద్ధి కోసం పాటుపడుతోంది. ఇక్కడి ప్రజలకు 50 వేల పక్కా ఇళ్లను అందించాం. గిరిజన సమాజంలో వెనుకబడిన వారికి కూడా మేము ప్రత్యేక సహాయం అందిస్తున్నాం. ఏ దేశమైనా ఆర్థికంగా సాధికారత సాధించాలంటే నౌకా నిర్మాణంపై దృష్టి సారించాలి. బీజేపీ ప్రభుత్వం ఈ దిశగా ప్రధాన అడుగు వేసింది. నౌకా నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు మేము రూ. 70 వేల కోట్ల ప్యాకేజీని ఆమోదించాం. ఇది భారతదేశానికి రూ. 4.5 లక్షల కోట్ల పెట్టుబడిని తెస్తుంది. డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది’ అని ప్రధాని మోదీ తన ఒడిశా పర్యటనలో పేర్కొన్నారు.పధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 27న ఒడిశాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఝూర్సుగూడలో, టెలికమ్యూనికేషన్స్, రైల్వేలు, ఆరోగ్య సంరక్షణ, ఉన్నత విద్య, నైపుణ్య అభివృద్ధి, గ్రామీణ గృహనిర్మాణం తదితర రూ. 60 వేల కోట్లకు పైగా విలువైన బహుళ ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.

## చైర్మన్‌ను ఎప్పుడూ గౌరవస్తాం.

విరామం ఏపీ శాసనమండలి సమావేశాలు తిరిగి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ప్రొటోకాల్ వివాదంపై చర్చించిన అంశాలను శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సభలో వివరించారు. ‘మా స్కూలే డిఫరెంట్ స్కూల్.. మా స్కూల్‌లో ట్రైనింగే డిఫరెంట్. మీరు ఆ స్కూలు కాదు కాబట్టి ప్రజాస్వామ్యం అంటే మీకు నవ్వులాటగా ఉంటుంది’ అంటూ వైసీపీ సభ్యులను ఉద్దేశించి పయ్యావుల మాట్లాడారు. అత్యున్నత స్థానంలో ఉన్న ఛైర్మన్ స్థానాన్ని తాము, తమ ప్రభుత్వం ఎప్పుడూ గౌరవిస్తుందని స్పష్టం చేశారు. ఛైర్మన్‌ను ఉద్దేశపూర్వకంగా ఇబ్బందులకు గురి చేయాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి ఎప్పుడూ లేదన్నారు. ఛైర్మన్ ప్రొటోకాల్ విషయంలో పొరపాట్లు జరిగాయేమోననే విషయాన్ని పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. ఇకపై ప్రొటోకాల్ పరంగా సమస్యలు పునరావృతంగా కాకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి పయ్యవుల కేశవ్ చెప్పారు.

## పండుగ పూట ప్రజలకు ఇబ్బందులు రావద్దు

వెళతారని, వారి రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. ట్రాఫిక్‌ను కంట్రోల్ చేయాలని సూచించారు. పలు జిల్లాల్లో వచ్చే 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్న హెచ్చరికల నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లతోపాటు సంబంధిత శాఖలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## పవన్‌ను చూస్తే బాలయ్యకు కడుపుమంట..

## చిరంజీవి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా

పవన్ ను చూస్తే హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు కడుపుమంటగా ఉంటోందని, సీఎంతో సమానంగా.. డిప్యూటీ సీఎం పదవిలో ఉండటాన్ని చూసి తట్టుకోలేకపోతున్నారని వైసీపీ మాజీమంత్రి పేర్ని నాని ఘాటు విమర్శలు చేశారు.అసెంబ్లీలో జగన్ సైకో అని చేసిన వ్యాఖ్యలపై పేర్ని నాని స్పందించారు. అసలు పెద్ద సైకో బాలకృష్ణ అని, ఎన్టీఆర్ బసవ తారకమ్మ వంటి వారి కడుపున పుట్టి అసెంబ్లీలో నీచపు మాటలు మాట్లాడుతున్నారా ? అని ప్రశ్నించారు. అసెంబ్లీలో బాలకృష్ణలాంటి వారికోసం బ్రీత్ అనలైజర్ టెస్టులు పెట్టాలని డిమాండ్ చేశారు. తప్పతాగి, కళ్లు నెత్తికెక్కి బాలకృష్ణ నోటికొచ్చిందల్లా మాట్లాడారని, చిరంజీవిని కామినేని శ్రీనివాస్ పొగిడే సరికి తన సైకో ఆలోచనల్ని బయటపెట్టారని విమర్శించారు. ఆనాడు అఖండ సినిమాకు కూడా టికెట్ రేట్లు పెంచి సహాయం చేయాలని సీఎం హోదాలో జగన్ ఆదేశించారని గుర్తుచేశారు.

## రెండు గంటలు సలహా ఇచ్చి రూ. 11 కోట్లు తీసుకున్నా

బీహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. “నేను ఒక రెండు గంటల పాటు సలహా ఇచ్చినందుకు రూ. 11 కోట్లు తీసుకున్నాను. ఇదీ... ఈ బీహార్ కుర్రాడి సత్తా” అని ఆయన అన్నారు. డొల్ల కంపెనీల ద్వారా తన పార్టీకి విరాళాలు వస్తున్నాయన్న ఆరోపణలపై ఆయన స్పందించారు.వృత్తిపరమైన ఫీజుల ద్వారానే తాను నిధులు సమకూర్చుకున్నానని ప్రశాంత్ కిశోర్ స్పష్టం చేశారు. జీఎస్టీ, ఆదాయపు పన్ను చెల్లించి తన సొమ్మును పార్టీకి విరాళంగా ఇచ్చానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరిపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. 1995లో ఒక హత్య కేసులో ఆయనను దోషిగా తేలారని, ఆయనను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అప్పట్లో తాను మైనర్‌ను అంటూ తప్పుడు పత్రాలు సమర్పించడం ద్వారా ఆయన శిక్ష నుండి తప్పించుకున్నారని ఆరోపించారు. పదో తరగతి కూడా పూర్తి చేయని సామ్రాట్ చౌదరి డిగ్రీ పట్టా పొందడం ఆశ్చరం కలిగిస్తోందని ఆయన అన్నారు.ప్రజలంతా తమ పిల్లలను ఎలా చూసుకోవాలో లాలూప్రసాద్ యాదవ్‌ను చూసి నేర్చుకోవాలని అన్నారు. ఆయన కుమారుడు తేజస్వి యాదవ్ తొమ్మిదో తరగతి కూడా పాస్ కాలేదని, కానీ బీహార్‌కు రాజును చేయాలని లాలూ ప్రసాద్ ఉబలాటపడుతున్నారని ఎద్దేవా చేశారు. సామాన్యుల పిల్లలు గ్రాడ్యుయేట్ చేసినా వారికి ఉద్యోగాలు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## స్థానిక సమరానికి బీజేపీ సై..

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో, ఈ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్‌తో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, ఈ ఎన్నికల ఫలితాలు దానికి నిదర్శనంగా నిలుస్తాయని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రపతి, గవర్నర్ల పేర్లతో ఇప్పటివరకు ఎన్నికలను అనవసరంగా ఆలస్యం చేసిందని రాంచందర్ రావు విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఇప్పుడు రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా పూర్తి విరక్తితో ఉన్నారని ఆయన ఆరోపించారు.తమ పార్టీ విజయానికి బలమైన పునాదులు ఉన్నాయని రాంచందర్ రావు తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు తాను ఇప్పటికే 23 జిల్లాల్లో యాత్రలు పూర్తి చేశానని, మరో నాలుగు జిల్లాల పర్యటన మిగిలి ఉందని వివరించారు.

## విద్యార్థులకు ప్రతి నెలా రూ.2 వేలు

ఐటీఐలను ఏటీసీలుగా తీర్చిదిద్దారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా 65 ఏటీసీలను వర్చువల్‌గా సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 2034 నాటికి ఇక ట్రిలియన్ డాలర్ల ఎకానమీ.. 2047కు మూడు మిలియన్ ట్రిలియన్ డాలర్ల ఎకానమీకి చేరాలని ఆకాంక్షించారు. దేశంలో రెండున్న శాతంగా ఉన్న మనం 5 శాతం జీడీపీని దేశానికి అందజేస్తున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో 5 శాతం జీడీపీని 10 శాతానికి పెంచేందుకు తెలంగాణాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. అనంతరం దావోస్ పర్యటనలో భాగంగా అక్కడ టాటా టెక్నాలజీస్ సంస్థతో చర్చలు జరిపామని తెలిపారు. రాష్ట్రంలో ఉద్యోగావకాశాలు ఉన్నా.. యువతలో నైపుణ్యం లేదని విషయం తమ దృష్టి వచ్చిందని అన్నారు. హైదరాబాద్ వచ్చాక చదువుతో పాటు విద్యార్థులకు సాంకేతిక నైపుణ్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్రంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు ఆలోచన చేశామని అన్నారు. మంత్రివర్గ భేటీలో చర్చించి ఐటఐలను అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటరలుగా మార్చామని పేర్కొన్నారు. ప్రభుత్వం నుంచి రూపాయి ఖర్చు లేకుండా మొత్తం టాటా సంస్థనే భరించిందని అన్నారు. ట్రైనింగ్ సెంటర్లలో శిక్షణ పొందిన 90 శాతం మందికి ఉద్యోగాలు వస్తున్నాయని అన్నారు. త్వరలో మరో 53 ఏటీసీలను పెడుతున్నాయని స్పష్టం చేశారు.నైపుణ్యం లేకుండా ఇంజినీరింగ్ పట్టా ఉన్నా ఏమాత్రం ఉపయోగం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు మట్టిలో మాణిక్యాలను వెలికి తీస్తామని తెలిపారు. గత బీఆర్ఎస్ సర్కార్ యువతను పట్టించుకోకుండా గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. యువతలో నైపుణ్యం ఉంటే దేశాలన్నీ మన ముందు మోకరిల్లుతాయని కామెంట్ చేశారు. తలరాతలు మారలంటే చదువు ఒక్కటే మార్గమని.. అదరికీ ప్రభుత్వం సహకరిస్తుందని అన్నారు.స్కిలు లేకపోవడంతో యువతకు ఉద్యోగాలు రాక చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారని, గంజాయి కేసులు పెరుగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గంజాయ అలవాటు నుంచి అమ్మకందారులుగా మారుతున్నారని తెలిపారు. ఒకప్పుడు ఐటీఐలో చదివితే అప్రంటీస్‌గా తీసుకునే వారని అన్నారు. ఇక నుంచి యువతను ఆర్టీసీలో అప్రంటీస్‌లుగా తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కోరారు. వచ్చే ఏడాది నుంచి ప్రతి ఏటీసీ విద్యార్థికి స్కాలర్‌షిప్ అందిస్తామని.. ట్రైనింగ్ తీసుకునే విద్యార్థికి ప్రతినెలా రూ.2 వేలు ఇస్తాయని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.మూసీ మహోగ్రరూపంతో వరద పోటెత్తి ఇమ్లీబన్(ఎంజీబీఎస్) బస్టాండ్‌ను ముంచెత్తింది. దీంతో అర్ధరాత్రి సమయంలో ప్రయాణికులంతా ఆందోళనతో ఆగం అయ్యారు. అయితే ఈ వరదపై సీఎం రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. అత్యవసర సమీక్ష నిర్వహించి కీలక ఆదేశాలు జారీ చేశారు.మూసీ వరదలపై సీఎం రేవంత్ రెడ్డి.. పోలీస్, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులను అప్రమత్తం చేసి పరిస్థితిని స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా.. ప్రయాణికులెవరూ ఆందోళనకు గురికావొద్దని.. ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు చేపట్టిందని అన్నారాయన. అదే సమయంలో బస్టాండ్ వద్ద ఉన్న ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అర్ధరాత్రి నుంచే సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.ఇదిలా ఉంటే.. ఎడతెరిపి లేకుండా కురిసిన వానలకు ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లు నిండుకుండను తలపిస్తున్నాయి. గేట్లు ఎత్తేయడంతో మూసీ ఉగ్రరూపం దాల్చింది. నది వెంట హైదరాబాద్‌లో పలు ప్రాంతాలు నీటమునిగాయి. పురానాపూల్ వంతెనపైకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో ఎంజీబీఎస్ జలదిగ్బంధంలో ఉండడంతో బస్సులను ఎక్కడిక్కడే ఆపేస్తున్నారు. నల్లగొండ, మిర్యాలగూడ, ఖమ్మం నుంచి వచ్చే బస్సులను ఎల్బీనగర్, దిల్‌సుఖ్‌నగర్ వరకే అనుమతిస్తున్నారు. అలాగే.. మహబూబ్‌నగర్, కర్నూల్ నుంచి వచ్చే బస్సులను ఆరాంఘర్‌లోనే ఆపేస్తున్నారు. వరంగల్, హనుమకొండ నుంచి వచ్చే బస్సులను ఉప్పల్ రింగ్‌రోడ్.. ఆదిలాబాద్, నిజామాబాద్ నుంచి వచ్చే బస్సులను జూబ్లీ బస్టాండ్ వరకే అనుమతిస్తున్నారు. ఇంకోవైపు..మూసారాంబాగ్ బ్రిడ్జిని మూసేయడంతో.. దిల్‌సుఖ్ నగర్-అంబర్ పేట్ రాకపోకలు ఆగిపోయాయి. వరద నీళ్లతో కాలనీలు మునుగుతుండగా, ప్రజలను పునరావాస కేంద్రాలకు అధికారులు తరలిస్తున్నారు. ఎగువన వరద నీరు పోటెత్తుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ఇదేనా పద్ధతి

తీసుకుని మంత్రులపై తీవ్ర వ్యాఖ్యలతో విమర్శలకు దిగడం, సొంత అజెండాలతో ప్రశ్నలు సంధించడంపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించినట్లు తెలిసింది. పలువురు ఎమ్మెల్యేల పేర్లను ప్రస్తావిస్తూ ఇటీవలి కాలంలో ఎన్నడూలేనట్లుగా ఆయన తీవ్ర స్వరంతో మండిపడ్డారు. ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఏం మాట్లాడుతున్నారు, ఎలాంటి ప్రశ్నలు అడుగుతు న్నారో శాసనసభా వ్యవహారాల మంత్రిగా చూసుకోవాలి కదా అని పయ్యావుల కేశవ్‌నూ ప్రశ్నించినట్లు తెలిసింది. శాసనసభలో ‘ప్రతిపక్షం’ లేని మాట నిజం! అధికార పార్టీ సభ్యులే ప్రతిపక్షపాత్ర పోషిస్తూ... ప్రజా సమస్యలను లేవనెత్తుతుండటమూ నిజం! కానీ... కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు మరింత ‘స్వేచ్ఛ’ తీసుకుని మంత్రులపై తీవ్ర వ్యాఖ్యలతో విమర్శలకు దిగడం, సొంత అజెండాలతో ప్రశ్నలు సంధించడంపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించినట్లు తెలిసింది. పలువురు ఎమ్మెల్యేల పేర్లను ప్రస్తావిస్తూ ఇటీవలి కాలంలో ఎన్నడూలేనట్లుగా ఆయన తీవ్ర స్వరంతో మండిపడ్డారు. ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఏం మాట్లాడుతున్నారు, ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో శాసనసభా వ్యవహారాల మంత్రిగా చూసుకోవాలి కదా అని పయ్యావుల కేశవ్‌నూ ప్రశ్నించినట్లు తెలిసింది. చీఫ్ విప్, విప్‌లూ దీనికి బాధ్యులే అని స్పష్టం చేసినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం ప్రకారం... శుక్రవారం మధ్యాహ్నం అసెంబ్లీకి వచ్చిన వెంటనే తన చాంబర్‌లో కొందరు పార్టీ సీనియర్ నేతలు, సీనియర్ మంత్రులతో చంద్రబాబు భేటీ అయ్యారు. నాటి పరిణామాలపై వారితో చర్చించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గురువారం సభలో మాట్లాడుతూ.. ‘ఓ ఉద్యోగి బదిలీ విషయంలో చంద్రబాబుకు, లోకేశ్‌కు, హోం మంత్రికి లేఖలు ఇచ్చీ ఇచ్చీ తన లెటర్‌ప్యాడ్ అయిపోయింది కానీ ఇంత వరకు బదిలీ జరగలేదు’ అని వ్యాఖ్యానించారు. దీనిపై సీఎం తీవ్రంగా స్పందించారు. ఇది తీవ్ర ఆక్షేపణీయమన్నారు. ఆ తర్వాత లాబీల్లో తనకు కనిపించిన సుధీర్ రెడ్డిని అక్కడే మందలించారు. ఇక... రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వైఖరి కూడా ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చింది. అన్నీ తెలిసిన ఆయన... సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారిని తన్నాలన్నట్లుగా వ్యాఖ్యలు చేయడం ఏమిటని సీఎం సీరియస్ అయ్యారు. నిజానికి... బూర వ్యాఖ్యలపై సభలోనే మంత్రి అనిత స్పందించారు. ‘మీరు సీనియర్ అధికారిగా వ్యవహరించారు. చట్టాల గురించి తెలుసుకదా’ అని వ్యాఖ్యానించారు. ఇక... గురువారం సీఎం సభలో ఉన్న సమయంలోనే ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సోషల్ మీడియా పోస్టుల విషయంలో హోంశాఖ తీరు సరిగా లేదంటూ తప్పు పట్టారు. ఈ విషయాన్ని ప్రస్తావించిన సీఎం... సీనియర్లు కూడా ఇలా మంత్రులను లక్ష్యంగా చేసుకుని మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. గురువారం సభలో తన సమక్షంలోనే జరిగిన కైకలూరు, హిందూపురం ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, నందమూరి బాలకృష్ణ సంవాదంపై కూడా చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇది జరిగి ఉండాల్సిన పరిణామం కాదని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం. అసెంబ్లీ సమావేశాల రెండో రోజున ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సభలో పీసీబీ చైర్మన్ మీద ఆరోపణలు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేరునూ ప్రస్తావించారు. దీనిపైనా చంద్రబాబు స్పందించారు. మొత్తంగా ఇలాంటి పరిణామాలు దురదృష్టకరమని, వ్యక్తులను, మంత్రులను లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం సరికాదని అన్నట్లు తెలిసింది.

### తేడా ఉండాలి కదా...

మనం అధికారంలో ఉండీ.. మనపై సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటే సిగ్గుపడాల్సి వస్తోందని పలువురు ఎమ్మెల్యేలు సభలో చేసిన వ్యాఖ్యలపైనా చంద్రబాబు స్పందించారు. అక్రమ నిర్బంధాలు, అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తే మనకూ వైసీపీకీ మధ్య తేడా ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి కొన్ని పరిమితులు ఉంటాయని... చట్టం, న్యాయం, నిబంధనలు పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సభలో సీనియర్ ఎమ్మెల్యేలు కొందరు సబ్జెక్ట్ పరంగా మాట్లాడుతున్నారని... అలాంటి చర్చలను ఆహ్వానించాల్సిందేనని, మిగిలిన ఎమ్మెల్యేలు వారిని చూసి సభలో ఎలా మాట్లాడాలో తెలుసుకోవాలని సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో బుచ్చయ్య చౌదరి సబ్జెక్ట్ పరంగా మాట్లాడుతున్నారని, ఎక్కడా వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవడంలేదని తెలిపారు. సభ్యుల తీరుపై చర్చించేందుకు శనివారం మధ్యాహ్నం టీడీఎల్పీ సమావేశం పెట్టాలని ఓ దశలో భావించారు. దీనిపై ఇంకా తుది నిర్ణయానికి రాలేదు.

## కాఫీ గోలతో విలువైన ప్రశ్నలు రాకుండా చేశారు

మండలిలో వైసీపీ దెబ్బలాడటం దౌర్భాగ్యమని మండిపడ్డారు. శాసనసభలో ప్రశ్నలకు వైసీపీకి అవకాశం ఉన్నా రావట్లేదని.. మండలికి వచ్చిన వారు కాఫీ, టీల కోసం దెబ్బలాడటం సిగ్గుచేటంటూ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ కాఫీ, టీ కోసం చేసిన గొడవ వల్ల మండలిలో ప్రశ్నలే రాకుండా పోయాయని అన్నారు. ప్రభుత్వ భూములు సాగు చేస్తున్న ఎస్టీలకు పట్టాలు ఇచ్చే విలువైన ప్రశ్నకు వైసీపీ తమ కాఫీ గోలతో సభ ముందుకు రాకుండా చేశారని ఫైర్ అయ్యారు.వైసీపీ చంపిన చంద్రయ్య కొడుక్కి ఉద్యోగం ఇవ్వటాన్ని తప్పుపట్టటం దుర్మార్గమన్నారు. వివేకా కూతురు సునీతను వైసీపీ వదిలేసినట్లుగా.. ప్రాణాలు కోల్పోయిన తమ కార్యకర్తల బిడ్డల్ని వదిలేయలేమని స్పష్టం చేశారు. ‘వైసీపీ హయాంలో నేను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు నా హ్యాండ్ బ్యాగ్ మొత్తం తీసి తనిఖీ చేశారు. ఓ మహిళ సభ్యురాలి హ్యాండ్ బ్యాగ్ తనిఖీ చేయటం ప్రోటోకాలా’ అంటూ గుమ్మడి సంధ్యారాణి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.కాగా... ఈరోజు కాఫీ విషయంలో మండలిలో రగడ చోటు చేసుకుంది. అసెంబ్లీకి ఒకలా... మండలిలో ఒకలా కాఫీలు, భోజనాలు ఇస్తున్నారంటూ వైసీపీ ఎమ్మెల్సీలు ఆందోళనకు దిగారు. అయితే దీనిపై మంత్రి పయ్యావు మాట్లాడుతూ శాసనసభ, మండలిలో కాఫీ, భోజనాల విషయంలో తేడా ఏం లేదని స్పష్టం చేశారు. అయినప్పటికీ సభ్యులు ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ఆందోళన కొనసాగించారు. దీంతో సభలో గందరగోళ పరిస్థితి నెలకొనడంతో ఛైర్మన్ మోషేన్ రాజు సభను కాసేపు వాయిదా వేయాల్సి ఉంది.తలొగ్గవద్దని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే.. టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు సూచించారు. కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడంపై మరింత శ్రద్ధ పెట్టాలన్నారు. ఢిల్లీలో ఖర్గేతో మహేశ్‌గౌడ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, డీసీసీ అధ్యక్షుల నియామకం, జూబ్లీహిల్స్ అభ్యర్థి ఎంపిక, బీసీ రిజర్వేషన్ బిల్లు సహా ఇతర అంశాలపై చర్చించినట్టు తెలిసింది. ఖర్గేను కలిసిన తర్వాత మహేశ్‌గౌడ్ ఆ వివరాలను మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, తీసుకుంటున్న ప్రజాహిత నిర్ణయాలను ఖర్గేకు వివరించినట్లు చెప్పారు. జిల్లాల్లో సమర్థవంతమైన క్షేత్రస్థాయిలో ప్రతిపక్షాలను దీటుగా ఎదుర్కొనే నాయకులకే బాధ్యతలు అప్పగించాలంటూ నిర్దేశించారని తెలిపారు. సంస్థాగత పునర్నిర్మాణం పకడ్బందీగా చేపట్టాలని, ఏ గ్రూపు ఒత్తిడికీ లొంగకుండా పనిచేయాలని చెప్పారన్నారు. అక్టోబరు 4 నుంచి ఏఐసీసీ పరిశీలకులు అన్ని జిల్లాల్లో పర్యటిస్తారని, 14వ తేదీ నాటికి ఒక్కో డీసీసీ అధ్యక్ష పదవి కోసం ఆరుగురి పేర్లను అధిష్టానానికి సమర్పిస్తారని పేర్కొన్నారు.

## ‘డిజిటల్ బుక్‌లో ఫిర్యాదులు, వీడియోలు రికార్డ్ అవుతున్నాయి’

వ్యవస్థలను మేనేజ్ చేయడం చంద్రబాబుకు తెలుసు. ప్రతీ వైఎస్సార్‌సీపీ కార్యకర్త అప్రమత్తంగా ఉండాలి. బూత్ లెవల్‌లో నిత్యం పరిశీలిస్తూ ఉండాలని సూచించారు.చిత్తూరులో వైఎస్సార్‌సీపీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అధ్యక్షతన పుంగనూరు నియోజకవర్గం విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల నియోజకవర్గాల సమన్వయకర్తలు, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్ రెడ్డి, ఆకేపాటి అమరనాథ్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి సహా పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సజ్జల మాట్లాడుతూ..‘ప్రజలకు సంక్షేమం అందించడమే అజెండాగా వైఎస్ జగన్ పాలన సాగింది. సంస్థాగతంగా పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాం. భవిష్యత్తులో వైఎస్సార్‌సీపీ స్పష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తుంది. రాబోయే వైఎస్ జగన్ పాలనలో కార్యకర్తలకే ప్రాధాన్యత ఉంటుంది. మీ పాత్ర ప్రత్యక్షంగా ఉంటుంది. జగన్ చేసే యజ్ఞంలో మనం క్రియాశీలక పాత్రదారులం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కానీ, వైఎస్ జగన్.. ప్రజల సంక్షేమం లక్ష్యంగా పాలన చేశారు. టీడీపీ కమిటీలు దోచుకోవడమే లక్ష్యంగా పనిచేస్తాయి. జగనన్న సైనికులు అని గర్వంగా చెప్పుకునే విధంగా మీరు పనిచేస్తున్నారు. ఎన్నో ఇబ్బందులు ఉన్నప్పటికీ మేము ఉన్నాము అని చెప్తున్నారు. ప్రజా శ్రేయస్సు కోసం పాటు పడిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. మనకు 18 లక్షలు మంది క్రియాశీలక సైన్యం ఉంది. ఎల్లో మీడియా, సోషల్ మీడియా గ్లోబల్ ప్రచారం చేస్తున్నారు. మన వాళ్ళు సోషల్ మీడియా ద్వారా వాటిని అడ్డుకుంటున్నారు. వ్యక్తిత్వ హననం, అబద్ధపు ప్రచారం చేస్తున్న ఎల్లో మీడియాను మన సోషల్ దీటుగా ఎదుర్కొంటోంది. వ్యక్తిగతంగా దాడికి రెడ్ బుక్ ఉపయోగించారు.మనం డిజిటల్ బుక్‌ను లాంచ్ చేశాం. కార్యకర్తలకు ఎంత ప్రాధాన్యత ఇవ్వబోతున్నాం అనే దానికి ఇది గుర్తు. ఫిర్యాదులు వస్తున్నాయి, వీడియోలు రికార్డు చేస్తున్నాం. డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా నమోదు చేయవచ్చు. చట్టబద్ధంగా వారిని శిక్షించేందుకు ఇది ఉపయోగ పడుతుంది. ప్రతీ ఒక్కరికి పార్టీ గుర్తింపు కార్డులు అందిస్తాం, టెక్నాలజీ వాడుకుని ముందు వెళ తున్నాం. అన్యాయమైన పాలన చంద్రబాబు సాగిస్తున్నారు. ఓటర్లను తొలగించడం, వ్యవస్థలను మేనేజ్ చేయడం చంద్రబాబుకు తెలుసు. ప్రతీ కార్యకర్త, నాయకులు అప్రమత్తంగా ఉండాలి, బూత్ లెవల్లో నిత్యం పరిశీలిస్తూ ఉండాలి. నిర్మాణాత్మకమైన పార్టీగా, సంస్థాగతంగా సిద్ధం చేస్తాం. రాబోయే 30 ఏళ్లలో తిరుగులేని శక్తిగా వైఎస్సార్‌సీపీని బలోపేతం చేస్తున్నాం. ప్రత్యర్థులను వణుకు పుట్టించేలా ఈరోజు పుంగనూరు నియోజకవర్గం సమావేశానికి హాజరయ్యారు. బీటలు వారిన కోటలు టీడీపీ అని వ్యాఖ్యలు చేశారు.పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. పార్టీ అధినేత వైఎస్ జగన్ ఆదేశాలు మేరకు గ్రామ స్థాయి కమిటీలు ఏర్పాటు చేశాం. గ్రామ కమిటీలకే పూర్తి బాధ్యత, రాబోయే ఐదేళ్లు వీరికే బాధ్యత అప్పగిస్తామన్నారు.భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ..‘రాష్ట్రంలో అన్ని కమిటీలు నియమించిన మొట్టమొదటి నియోజకవర్గం పుంగనూరు నియోజకవర్గం. రాబోయే జగనన్న ప్రభుత్వంలో కార్యక్తలకే మొదటి ప్రాధాన్యత. జగనన్న మాటగా మీరు గ్రామస్థాయిలో తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మీపై ఉంది.ఆకేపాటి అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ.. గతంలో జరిగిన పొరపాట్లు ఈసారి జరగనివ్వను. కార్యక్తలకే మొదటి ప్రాధాన్యత అని జగనన్న చెప్పారు.

## మైక్రోబ్రూవరీల ఆలోచన మానుకో..

## రేవంత్ రెడ్డి నువ్వు ఓ యూ టర్న్ సీఎం

ఇది దుర్మార్గమని, క్రిమినల్ నెగ్లిజెన్స్ అని ఆరోపించారు.వరద అంచనా వేయడంలో ప్రభుత్వ వైఫల్యం, ప్రణాళికలు వేయడంలో వైఫల్యం, ప్రభుత్వ విభాగాల సమన్వయంలో వైఫల్యం.. వెరసి జల దిగ్బంధంలో హైదరాబాద్ అంటూ హరీశ్ రావు ఎద్దేవా చేశారు. మహాత్మా గాంధీ బస్ స్టేషన్ లో ప్రయాణికులు వరద నీటిలో చిక్కుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పండగ వేళ సొంతూళ్లకు వెళ్లలేక, భయంభయంగా రాత్రి నుంచి అక్కడే పడిగాపులు కాస్తున్నారని ఫైర్ అయ్యారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరించాలని హితవు పలికారు. రేవంత్ రెడ్డి.. మీ బురద రాజకీయాలు కాసేపు పక్కన పెట్టి వరదలో చిక్కుకున్న ప్రయాణికులను సురక్షితంగా తరలించండి అంటూ సెటైర్లు వేశారు. మూసీ నది పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళనలో ఉన్నారని.. ఎప్పటికపుడు సమాచారం అందిస్తూ, అప్రమత్తం చేస్తూ, ముంపు ప్రభావం ఉన్న వారిని తరలించి భరోసా కల్పించాలన్నారు. తీవ్ర వర్షాలు, వరదల నేపథ్యంలో రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నామని హరీశ్ రావు ట్వీట్ చేశారు.ఆదాయం పెంచుకునేందుకు అడ్డదారులు వెతుక్కుంటున్న రేవంత్ సర్కార్.. ప్రజలపై పన్నుల భారం మోపుతోందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు.ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా తెలంగాణ సీఎంపై తీవ్ర విమర్శలు చేశారు. 6 గ్యారంటీలు 420 హామీల ఊసు లేదు కానీ మద్యం ఆదాయం రెట్టింపు చేసుకునే దిశగా కొత్త పాలసీ తెచ్చారని, కేసీఆర్ తెచ్చిన పథకాలకు కోతలు, ప్రజలకు పన్నుల వాతలు తప్ప 22 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. ఇప్పటికే మద్యం ధరలను ఇష్టారీతిగా పెంచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆదాయాన్ని మరింత పెంచుకునే విధంగా కొత్త పాలసీ తెచ్చిందని తెలిపారు. ఇప్పుడు మద్యం షాపుల దరఖాస్తు ఫీజును ఏకంగా రెండు లక్షల నుంచి మూడు లక్షల రూపాయలకు పెంచారన్నారు.ప్రజలపై ఆర్టీసీ బస్సు చార్జీల మోతలు, వాహనాలపై పన్నుల భారం మోపారు, ఆర్ఆర్ టాక్స్‌లు వేశారని తెలిపారు. ప్రజలకు సంక్షేమం పెంచుతామని ఎన్నికల్లో హామీ ఇచ్చి గద్దె నెక్కగానే గరీబోళ్ల సంపాదనను కొల్లగొట్టే పథకాలు రచిస్తున్నారని ఆరోపించారు. బెల్ట్ షాపులు ఎత్తివేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ దాన్ని తుంగలో తొక్కి గ్రామ గ్రామాన మద్యం ఏరులై పారేలా చేసిందన్నారు. మద్యం అమ్మకాలు టార్గెట్ రీచ్ కాలేదని అధికారులకు మెమోలు ఇచ్చిన ఘనత రేవంత్ సర్కార్‌దన్నారు. పల్లె పల్లెకు మద్యం చేర్చడంపై ఉన్న శ్రద్ధ పల్లె పల్లెకు వైద్యాన్ని అందించడంపై లేదని విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో నాసిరకం మద్యం బ్రాండ్లను విచ్చలవిడిగా అనుమతించి మద్యం ఆదాయం పెంచుకోవాలనే స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందన్నారు.వందలకొద్దీ కొత్త బ్రాండ్లు వస్తున్నాయి అంటున్నారు.. అడ్డగోలుగా బ్రాండ్లను పెంచి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతారా? అని ప్రశ్నించారు. యూరియా ఇవ్వరు కానీ ఊరి ఊరికో మద్యం దుకాణం ఇస్తాం తీసుకోండి అంటోంది ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. పబ్బులు, క్లబ్బుల గురించి గబ్బుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి.. పబ్బులకు అనుమతి రద్దు చేయకపోగా కొత్త పబ్బులకు పర్మిషన్ ఇస్తూ కమీషన్లు దండుకుంటున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి నువ్వు ఓ యూ టర్న్ సీఎం.. ఎన్నికల్లో చెప్పింది ఒకటి ఇప్పుడు చేస్తున్నది మరొకటి.. మైక్రోబ్రూవరీల మూర?పు ఆలోచన మానుకో రేవంత్ అని హరీశ్‌రావు సూచించారు.

అఖండ భూమి
మంగళవారం 30-09-2025

# పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం



**చెరుకుపల్లి సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** పౌష్టిక ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి అన్నారు సోమవారం మండలంలోని గుల్లపల్లి సచివాలయం నందు పోషణ మాస ఉత్సవాల కార్యక్రమం లో భాగంగా మెగా పేరెంట్స్ డే నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోషణతో కూడిన పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలిపారు అలాగే తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహారాలైన ఆకుకూరలు చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో గ్రామ మహిళ సంరక్షణ కార్యదర్శి రమాదేవి అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# వెదురుపల్లిలో అమ్మవారి నవరాత్రులు ఘనంగా నిర్వహించిన

మాజీ సర్పంచ్ రెడ్డి అప్పలనాయుడు



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాచవరం మండలంలో గల వెదురుపల్లి గ్రామంలో దసరా నవరాత్రుల్లో సందర్భంగా వెదురిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద అమ్మవారిని తీసి ప్రతిరోజు అమ్మవారికి అభిషేకములు పూజలు నిర్వహిస్తూ రాత్రి వేళలో అమ్మవారి ప్రాంగణం వద్ద సాంస్కృతిక ఆజ్ఞాపిక కార్యక్రమంలో భాగంగా భాగంగా పీకే గూడెం గునుపూడి మాడుగుల తదితర గ్రామాల నుండి నైపుణ్యం పొందిన కోలాట బృందముల వారిచే కోలాటములు భజనలు చేసి అమ్మవారిని ఆరాధించడం జరిగింది భక్తులు తిలకించడం జరిగింది అమ్మవారి ప్రాంగణంలో సోమవారం భక్తులతో కుంకుమ పూజ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో కాళ్ళ వరహాల బాబు కాళ్ల ఆనందబాబు అంకంరెడ్డి జమ్మిలు రెడ్డి ప్రభాకర్ శెట్టి దొరబాబు వారి పారుపల్లి రమణబాబు పైల జోగారావు పోలుపర్తి అప్పలనాయుడు అనే చిన్నారి కాళ్ల శ్రీను కాళ్ల గంగాధర్ కాళ్ళ రమణ లగుడు రాజబాబు పోలిపర్తి సూరిబాబు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పశు వైద్య డాక్టర్ని శాశ్వతంగా నియమించాలి

నాతవరం పాడి రైతుల డిమాండ్




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో గల పశు వైద్యాలయం వద్ద శాశ్వత వైద్యాధికారి లేనందున రైతులు గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందికి గురవుతున్న సందర్భంలో పలుమార్లు అధికారులకు పశు వైద్యాధికారి నియమించాలని కోరిన నేటికీ నియమించకపోవడం వల్ల సోమవారం రైతులు ప్రజా సమస్యల పరిష్కారం కొరకు నాతవరం మండల ప్రత్యేక అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది . ఈ సందర్భముగా పాడి రైతులు మాట్లాడుతూ లక్షలో ఖర్చుపెట్టి ప్రభుత్వం పశువుల ఆసుపత్రి నిర్మించిన డాక్టరు దిగువ సిబ్బంది లేకపోవడం వల్ల మేము ఎవర్ని సంప్రదించాలో అర్థం అవలేదని వర్షాకాలం వలన పాడి గేదెలు అయిన ఆవులు గేదెలు మేకలు, గొర్రెలు నాటు కోళ్ళు కి సంక్రమించిన వ్యాధిని నిర్ధారించడానికి వైద్యులను సంప్రదించాలంటే ఎవరిని సంప్రదించాలో ఏ విధమైన మందులు వేయాలో తెలియక తీవ్ర ఇబ్బంది గురవుతున్నామని వ్యాధి ప్రభావంతో పశువులు మరణిస్తే దానివలన రైతులకు తీవ్ర నష్టం ఏర్పడుతుందని దీనిపై అధికారులు దృష్టి సాధించి తక్షణమే నాతవరం పశు వైద్యశాలకు పర్మినెంట్ డాక్టర్ని దిగు సిబ్బందిని నియమించాలని రైతులు వాపోయారు

## ఆపదలో అండగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయ నిధి : ఎరిక్షన్ బాబు

36 మందికి రూ. 26,39,242/- సియం ఆర్ ఏఫ్ చెక్కుల పంపిణి చేసిన



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆధ్వర్యంలో వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 36 మందికి రూ. 26,39,242/-ల చెక్కులను పంపిణి చేశారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ... ఆపదలో అండగా నిలిచేది ముఖ్యమంత్రి సహాయ నిధి అని, ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయాన్ని మరువకూడదని తెలిపారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# జీఎస్టీ పై ప్రజలకు అవగాహన ర్యాలీ

జిఎస్టి ఆఫీసర్" గాదం భాస్కరరావు"




**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం వివిధ వస్తువులపై జిఎస్టి భారం తగ్గించడంతో ప్రతి కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా ఉందని జిఎస్టి స్పెషల్ ఆఫీసర్ గాదం శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రమైన కొయ్యూరులో జీఎస్టీ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ గాదం శ్రీనివాసరావు మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అనేక వస్తువులపై జిఎస్టి తగ్గించడంతో ప్రతి కుటుంబానికి సుమారుగా 15 వేల రూపాయలు లబ్ధి చేకూరుతుందని ఆయన అన్నారు. సామాన్యులకు ప్రతి వస్తువు అందుబాటులో ఉండే విధంగా ఉంచేందుకే కేంద్ర ప్రభుత్వం ఈ జీఎస్టీ ని తగ్గించిందని తెలియజేశారు. ముందుగా మండల అభివృద్ధి కార్యాలయం నుండి రాజేంద్రపాలెం కోడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలను జీఎస్టీ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్ మా కాడ బాలరాజు రాజేంద్రపాలెం సర్పంచ్ పేట సింహాచలం సచివాలయ సిబ్బంది వెలుగు సిబ్బంది గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నూతన ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించిన ఎరిక్షన్ బాబు



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నూతనంగా మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా డీయస్ సీలో భాగంగా నూతనంగా ఉపాధ్యాయులుగా నియమితులైన వారికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఘనంగా సన్మానించి వారికి నియామక పత్రాలను అందజేశారు. కూటమి ప్రభుత్వంలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించి విద్యార్థుల విద్యా నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యా శాఖ అధికారి పి ఆంజనేయులు , ఏమ్ సీచైర్మన్ చేకూరి సుబ్బారావు టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# శ్రీలలితాదేవి నవరాత్రులలో 8 వ రోజు దుర్గాదేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు



**యానం సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** యానాంలో వేంచేసిన శ్రీలలితాదేవి అమ్మవారి నవరాత్రుల్లో 8వరోజు దుర్గాదేవిగా అవతరించి భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు-కుంకుమార్చనలు నిర్వహించిన ఆలయ అర్చకులు మానేపల్లి గణేష్... ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ బ్రహ్మ- విష్ణు-శివ త్రిమూర్తులు కలిసి పదిచేతులతో శక్తివంతమైన స్త్రీ రూపాన్ని సృష్టించారని, దేవీనవరాత్రులలో భక్తులు దుర్గాదేవిని శక్తి దేవతగా తొమ్మిది అవతారాలను పూజిస్తారని,దుర్గాదేవి నవరత్నమణి దీపకాంతులతో ప్రకాశించే దేవతయని, సింహవాహనారూడ దుర్గాదేవిగా ప్రకాశిస్తుందని, దుర్గాదేవిని శివునిలో సగం ఆకారంగా భావిస్తారని,సింహం స్వారీ చేయడం కనిపిస్తుందని,సింహం శక్తిని సూచిస్తుండగా దుర్గాదేవిని త్రియాంబకే అని పిలుస్తారని, అనగా అగ్ని సూర్యుడు-చంద్రుడు ఆమె కళ్లలో ప్రకాశిస్తుంటారని,దుర్గా అనే పదం కష్టములనుంచి ప్రజలను రక్షించేదని, ప్రపంచములో సర్వోనుత్తమైన శక్తి దుర్గాదేవియని, దుర్గతులను నివారించే పరాశక్తి దుర్గాదేవిగా భక్తులను అమ్మవారు అనుగ్రహిస్తారని ఈ అవతారంలో దుర్గముడనే రాక్షసుడిని అమ్మవారు సంహరించినట్లు పురాణాలు చెబుతున్నాయని, పంచప్రకృతి మహాస్వరూపాల్లో మొదటిది దుర్గారూపం భవబంధాలలో చిక్కుకున్న మానవుడిని అనుగ్రహించి మోక్షాన్ని ప్రసాదించే మాత,కోటి సూర్యప్రభలతో పూజిస్తే కనదుర్గ అమ్మవారి కరుణిస్తారనికనకదుర్గా అమ్మను అర్చిస్తే శత్రుపీడనం తొలగిపోతుందని సర్వత్రా విజయం ప్రాప్తిస్తుందని కనకదుర్గ అమ్మవారికి ఎర్రని వస్త్రం సమర్పించి ఎర్రటి అక్షతలు,ఎర్రటి పుష్పాలతో అమ్మను పూజిస్తే కనకదుర్గ అమ్మవారు కరుణిస్తారని ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మానేపల్లి గణేష్ తెలిపారు.

# మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ( పి పి పి ) నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలి లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదు

మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ పోరాట కమిటీ డిమాండ్

**అమలాపురం సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ ఉపసంహరించుకోవాలి ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి కామనగరువు మెడికల్ కళాశాలలో త్వరితన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి డిమాండ్ చేస్తూ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో నేడు కామనగరువు మెడికల్ కళాశాల వద్ద నిరసన ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతి గారికి వినతి పత్రం అందించడం జరిగింది ఈ సందర్భంగా వివిధ ప్రజాసంఘాల నాయకులు సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి కే సత్తిబాబు పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టి బత్తుల తులసిరావుసిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ టీవీ సుబ్బారావు దళిత శ్రీ శక్తి మహిళా సంఘం కొంకి రాజామణి బిఎస్పి నాయకులు పొలమూరు మోహన్ బాబు పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు అమలాదాసు బాబురావు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన మెడికల్ కళాశాలల పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్షిప్(పిపిపి) విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు ప్రభుత్వ రంగంలోనే వైద్య విద్య, ప్రజారోగ్యం కొనసాగించాలని దేశంలో ఎక్కడ లేని విధంగా వైద్య విద్యను పిపిపి పద్ధతిలో నిర్వహించాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేద, మధ్య తరగతి విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేసారు. విలువైన ప్రజాధనాన్ని ప్రైవేట్ వారికి అతి చౌకగా కట్టబెట్టే పిపిపి విధానం వైద్య రంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరించడంలో భాగమని వక్తలు విమర్శించారు. పిపిపి విధానానికి వ్యతిరేకంగా విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలు చేస్తున్న ఐక్య ఉద్యమాలకు రాజకీయపార్టీలు, మేధావులు అండగా నిలవాలని నిర్ణయించారు.





ప్రభుత్వ రంగంలో ప్రారంభమైన కళాశాలలను ప్రైవేట్పరం చేయడం దారుణమని అన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం పిపిపి విధానానికి కొత్త భాష్యం చెబుతూ ప్రజలను తప్పుదారి పట్టించేప్రయత్నం చేస్తుందన్నారు. మెడికల్ కాలేజీలను ప్రైవేట్ వారికి అప్పగించడం లేదని, ప్రభుత్వ రంగంలోనే ఉంటుందని, కేవలం నిర్మాణాలు మాత్రమే ప్రైవేట్ చేస్తోందని చెప్పి సమర్థించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం అమలాపురం రూరల్ మండలం సమనస గ్రామంలో నిర్మాణం చేపట్టినటువంటి మెడికల్ కాలేజ్ భవనాల నిర్మాణాలను కొంత వరకు పూర్తి చేసిందని, వాటిని చూపకుండా ఖాళీ స్థలాలను చూపిస్తూ తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ పరం చేయాలనుకున్న కళాశాలలు 30 నుంచి 50శాతం నిర్మాణం పూర్తయ్యాయని వివరించారు. ప్రజా ధనంతో సేకరించిన స్థలాలను, నిర్మాణాలను అతి చౌకగా ప్రైవేట్ వారికి అప్పగించే ఈ విధానం ప్రభుత్వ సొమ్మును పెట్టుబడీదారుల పరం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60, 40 శాతం వాటాతో నిర్మించిన ఈ భవనాలను ప్రైవేట్ వారికి 60 ఏళ్లకు లీజుకు ఇవ్వాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. ఐదు వేల కోట్లు ఒకేసారి గానీ, లేదా రాష్ట్ర బడ్జెట్లో ఏడాదికి రూ.600కోట్లు కేటాయిస్తే ఐదేళ్లల్లో ఈ భవనాలు పూర్తవుతాయని సూచించారు. విద్య, వైద్యం ప్రభుత్వ




అధీనంలో ఉంటేనే మానవ అభివృద్ధి సాధ్యమన్నారు. ప్రభుత్వ పిపిపి విధానానికి వ్యతిరకంగా ప్రజలు, విద్యార్థులు, యువత ముందుకొస్తున్నారని చెప్పారు. స్థానికంగా ఎక్కడిక్కడ ప్రజా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల ఆస్తిని కాపాడుకోవాలని కోరారు. డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలో సమనసలో నిర్మాణం చేపడుతున్నటువంటి మెడికల్ కళాశాలలో కాపాడుకునేందుకు అందరూ ఐక్యమత్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు అనంతరం జాయింట్ కలెక్టర్ నిశాంతి గారికి వినత పత్రాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో . వివిధ ప్రజాసంఘాల ఏ రవి వై రాజేష్ జివి రమణ దళిత శ్రీ శక్తి నాయకురాలు కొంకు రాజమణి మాల మహానాడు నాయకులు గద్ద వెంకటేశ్వరరావు సిఐటి నాయకురాలు టి నాగ వరలక్ష్మి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సకిలే సూర్యనారాయణ తాడి శ్రీరామ్ మూర్తి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు జిల్లా ఉపాధ్యక్షులు బుంగ సత్యనారాయణ మనోహర్ అమలదాసు బాబురావు చెల్లింగి త్రిమూర్తులు యువజన నాయకులు రమేష్ కుమార్ హరీష్ కుమార్ అంగన్వాడి జిల్లా ట్రెజరర్ పి అమూల్య భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మోహనరావు ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కే ప్రణీత్ సాయి కే శంకర్ శీలం. వెంకటేష్, గంటి చిరంజీవి గూడాల వెంకటరమణ పుల్లెల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యం.., మనందరి బాధ్యత




అడిషనల్ డీఎంహెచ్ఓ సుమలత.

**ఆలమూరు, సెప్టెంబర్ 29(అఖండ భూమి న్యూస్):** మహిళల ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవడం అందరూ బాధ్యతగా భావించి వారందరికీ సంపూర్ణ సహకారం అందించాలని కొత్తపేట ఎడిషనల్ డీఎంహెచ్ఓ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం.సుమలత అన్నారు. మండలంలోని ఆలమూరు, మూలస్థానం అగ్రహారం గ్రామాల్లో




సోమవారం సర్పంచ్ లు నేలపూడి లావణ్య, లంక వరప్రసాదరావు ఆధ్వర్యంలో స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా వైద్య ఆరోగ్య సిబ్బంది చిన్నారులకు ప్రత్యేక టీకాలను వేసారు. గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేసారు. మహిళల ఆరోగ్య రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులు విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్వైజర్లు టిఎన్వీ నాగలక్ష్మి, బి.వరలక్ష్మి, వై.అరుంధతి పర్యవేక్షణలో అంగన్వాడీ కార్యకర్తల బృందం తయారు చేసిన పౌష్టికాహార వంటకాలను గర్భిణులకు పంపిణీ చేశారు.

**మహిళ ఆరోగ్య రక్షణే ధ్యేయం**

మహిళల ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా పని చేసి ఎన్డీఏ ప్రభుత్వాల ప్రతిష్ఠను పెంచాలని ఆలమూరుకు చెందిన కూటమి నేతలు ఈదల రాంబాబు, రామానుజుల శేషగిరిరావు, కేతా రాంబాబు, చల్లా బాబీ, మానేపల్లి శ్రీనివాస్ అన్నారు. అలాగే మహిళల ఆరోగ్య సంరక్షణ కోసం తయారు చేసిన వంటకాలను పరిశీలించారు. అలాగే గర్భిణులకు పౌష్టికాహార కిట్లను అందజేసారు. ఈకార్యక్రమానికి పీహెచ్ సీ వైద్యులు సమ్మెలో ఉండటంతో విధులకు దూరంగా ఉన్నారు. సీహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, ఎంపీహెచ్ఈఓ కె.జ్యోతికుమార్, హెచ్ఈఓలు ఏవివి,రాజా, బి.సూర్యనారాయణ. సూపర్వైజర్లు పి.శివప్రసాద్, ఎం.శ్రీనివాసరావు, ఆర్,బాలామణి, ఎం ఎల్ హెచ్ పీలు కె.శ్వేత, కె.సుమాంజలి, ఆరోగ్య సిబ్బంది కె.సుజాత, పి.జయమణి, ఆర్.ప్రేమావతి, జి.లోవకుమారి, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విరిగి పడుతున్న కొండ చరియలు భయాందోళనలో ప్రయాణికులు

**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** కొండ చరియలు విరిగి పడడంతో ఆ ప్రాంతంలో ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. దేవీపట్నం నుండి విజయనగరం వరకు నిర్మించే జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మండలంలో చింతాలమ్మ ఘాట్రోడ్లో నిత్యం కొండ చరియలు విరిగి రోడ్డుకు అడ్డంగా పడుతున్నాయి. సోమవారం ఉదయం కూడా ఇదే రీతిలో భారీ స్థాయిలో కొండచరియలు విరిగిపడడంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం ఏర్పడింది సుమారు గంటపాటు ప్రయాణికులు ఎటు కదలకుండా ఉండి పోవాల్సిన దుస్థితి నెలకొంది వీటిని గమనించిన జాతీయ రహదారి నిర్మాణ సంస్థ యాజమాన్యం వెనువెంటనే విరిగిపడిన కొండ చరియలు ను తొలగించే ప్రయాణికులు ఇబ్బందులను తొలగించారు. అయితే నిత్యం చింతాలమ్మ ఘాట్రోడ్లో తో పాటు రంపుల ఘాట్ రోడ్ లో కూడా నిత్యం ఇదే విధంగా కొండ చరియలు విరిగి పడుతూనే ఉన్నాయి. ఇప్పటివరకు ప్రయాణికులకు ఎటువంటి ప్రమాదాలు సంభవించలేదు నిత్యం ఈ రహదారుల్లో వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతూనే ఉంటాయి అలాంటి



సమయంలో ఈ కొండ చరియలు విరిగిపడినట్లైతే పెను ప్రమాదాలు సంభవించే అవకాశాలు లేకపోలేదని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కొండ చరియలు విరిగి పడకుండా శాశ్వత మార్గం చూపెట్టే విధంగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు లేకుంటే ప్రమాదాలు సంభవించి అనేకమంది మృత్యువాత పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని పలువురు భావిస్తున్నారు.. ఘాట్రోడ్లో కొండలకు శాశ్వత రక్షణ చర్యలు చేపట్టకుండా తూతూ మంత్రంగా మట్టి పడకుండా



క్లాత్ ఏర్పాటు చేస్తున్నారు కానీ అవి ఎటువంటి రక్షణ ఇవ్వడం లేదు. వాటి స్థానంలో గోడలు కానీ ఇనుప మెస్సు ఏర్పాటు చేసినట్లయితే ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోవని మరికొందరు భావిస్తున్నారు. లేకుంటే వర్షాలు పడినప్పుడల్లా ఇటువంటి సంఘటనలు నిత్యం చోటు చేసుకునే ఉంటాయని పలువురు భావిస్తపలువురు. ఏది ఏమైనప్పటికీ ఈ ఘాట్ రోడ్లో శాశ్వత పరిష్కార మార్గాలు చూపాలని ఈ ప్రాంత ప్రయాణికులు కోరుతున్నారు

## ఆలమూరులో డీఎస్సీ విజేతలను ఘనంగా సత్కరించిన డాక్టర్ చల్లా.



**ఆలమూరు, సెప్టెంబర్ 29(అఖండ భూమి):** ఇటీవల డీఎస్సీ నియామక పత్రాలు అందుకున్నా ఆలమూరు మండలంకు చెందిన ఐదుగురు ఉపాధ్యాయులకు స్థానిక శ్రీకృష్ణదేవరాయ కాపు అసోసియేషన్ వారు ఘనంగా సత్కరించారు. ఆదివారం ఈ అసోసియేషన్ డాక్టర్ చల్లా స్వగృహం లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో డీఎస్సీ విజేతలను శాలువాలు,పూలమాలలు,నూతన వస్త్రాలు, స్వీట్లుతో సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. పినపళ్ల మహిళా పోలీస్ గా పనిచేస్తూ డీఎస్సీ సాధించిన కొమ్మిశెట్టి నారాయణమ్మ(సంధిపూడి), పేదరికాన్ని జయించి డీఎస్సీ సాధించిన మడికి గ్రామానికి చెందిన అక్కా, తమ్ముళ్ల సలాది కృష్ణవేణి, నాగమోహన మురళీకృష్ణ,భర్త పోయి ఇబ్బందులు ఎదుర్కొంటూనే విజయం సాధించిన పోతుల తనుజా సత్యవేణి స్వప్న,అలాగే తొలి ప్రయత్నం లోనే డీఎస్సీ సాధించిన అన్యం సంతోషిమాత లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణదేవరాయ కాపు సంఘం గౌరవ అధ్యక్షులు రామానుజుల శేషగిరిరావు,అధ్యక్షుడు చల్లా నానాజీ, ఉప సర్పంచ్ చల్లా లక్ష్మీభూషణం,కాపు సంఘం వైస్ ప్రెసిడెంట్ శ్రీపతి సూర్యనారాయణ,ట్రెజరర్ సిరిగినీడి పట్టాభి,సెక్రటరీ ఎలుగుబంటి సాయిబాబు,సభ్యులు ఎలుగుబంటి బూరయ్య,ఎలుగుబంటి చంటి,వెలుగుబంటి వెంకన్న,వెంపల సత్తిబాబు,చిన్నం హరిబాబు,శ్రీపతి వీర్రాజు,గంధం మురళీకృష్ణ,తిరణం ఉమ, అయితిరెడ్డి సురేష్, పురుషోత్తం వీర్రాజు, చల్లా ఉదయం, చల్లా వెంకటేశ్వరరావు, గొర్రిపూడి పెద్దకాపు తదితరులు పాల్గొన్నారు.


## ఆలమూరు బంగారు పాపమ్మ ఆలయంలో సామూహిక సరస్వతీ పూజలు.



**ఆలమూరు, సెప్టెంబర్ 29(అఖండ భూమి న్యూస్):** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలమూరు గ్రామంలో అత్యంత పురాతన ఆలయమైన బంగారు పాపమ్మ(స్వర్ణ బాల) ఆలయంలో సోమవారం మూలా నక్షత్రం సందర్భంగా ప్రధాన అర్చకులు కాళ్లకూరి సూరి పండు ఆధ్వర్యంలో చిన్నారులచే సామూహిక సరస్వతీ పూజలు నిర్వహించారు. విద్యాధిదేవత సరస్వతి దేవి అనుగ్రహం ఉంటే జీవితంలో రాణింపు ఉంటుందని ఈ సందర్భంగా సూరిపండుగారు తెలియజేశారు. సరస్వతి దేవి రూపంలో దర్శనమిస్తున్న స్వర్ణబాల అమ్మవారి అనుగ్రహం గ్రామం మీద సదా ఉండాలని తన ఆకాంక్ష వ్యక్తం చేశారు. అధిక సంఖ్యలో చిన్నారులు సరస్వతి పూజల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రులలో 8 వ రోజు సరస్వతి దేవిగా అవతరించి భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు





**కాకినాడ సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** కాకినాడలో వేంచేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రుల్లో 8వరోజు సరస్వతిదేవిగా అవతరించి భక్తులకు దర్శనం ఇచ్చిన అమ్మవారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు-కుంకుమార్చనలు నిర్వహించిన ఆలయ అర్చకులు సునీల్ శర్మ. ఈ సందర్భంగా శర్మ మాట్లాడుతూ ఈరోజు జగన్మాత చదువుల తల్లి సరస్వతీదేవి రూపంలో దర్శనమిచ్చే రోజని,పరాశక్తి తొలిగా ధరించిన ఐదు రూపాల్లో సరస్వతి ఒకటని,ఆ-మాత కేవలం చదువులనే కాదు సర్వశక్తి సామర్థ్యాలను తన భక్తులకు ప్రసాదిస్తుందని, మహామాయ భాషా జ్యోతిర్మయి-కళారన హృదయగా సరస్వతీ దేవిగా పూజలందు కొంటోందని,బ్రహ్మ చైతన్య స్వరూపిణిగా సరస్వతీదేవిని పురాణాలు అభివర్ణించాయని, త్రిశక్తి స్వరూపాల్లో సరస్వతి మూడో శక్తి రూపమని,సంగీత సాహిత్యాలకు అధిష్టాన దేవతయని,ఈతల్లిని ఆరాధించడం వలన బుద్ధి-వికాసం- విద్యాలాభం కలుగుతాయని, అమ్మవారిని శ్వేతపద్మాన్ని అధిష్టించి వీణ-కమండలం- అక్షరమాలను ధరించి అభయముద్రతో విరాజిల్లే శ్రీ సరస్వతీదేవి అలంకరణలో దర్శనమిస్తుందని ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శర్మ తెలిపారు. అలాగే వందలాదిగా మహిళలు అమ్మవారి ఆశీస్సులు కలగాలని కలశపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. కలశాన్ని త్రిమూర్త్యాత్మకంగా భావించి-విజయం- శుభంకోసం అమ్మవారి కలశపూజ ఈకార్యక్రమంలో పాల్గొన్నారు..

# ప్రభుత్వ కార్యాలయాలన్ని బోర్డులు , ఇతర కార్యకలాపాలన్ని మాతృ బాష లోనే జరగాలి

మోసానికి చిరునామాగా ఆంగ్ల బాష కీర్తి గడించింది .
ప్రభుత్వ కార్యాలయంల్లో ఆంగ్ల బాషను రద్దు చేయాలి .
ఎక్కువగా మోసాలు - కుంభ కోణాలు ఆంగ్ల బాష తోనే జరుగుతున్నాయి .
రాజమహేంద్రవరంబీ
అఖండభూమిబీ
మేడా శ్రీనివాస్ , డిమాండ్ ,
రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ ..



**సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** న్యాయస్థానాల్లో సైతం మాతృ బాష లోనే తీర్పులు అమలు చేస్తేనే ఆంగ్ల నేరాలు తగ్గుముఖం పడతాయని రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (అర్పిసి) ప్రధాన కార్యాలయంలో జరిగిన పార్టి వారాంతపు సమావేశంలో అర్పిసి వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పేర్కొన్నారు . మోసాలకు , అక్రమాకలకు, అధికార దుర్వినియోగ చర్యలకు ఆంగ్ల బాష ప్రసిద్ధి చెందింది . అత్యధిక మోసాలు అన్ని ఆంగ్ల బాష లోనే జరుగుతుండటం విశేషం . ఆంగ్ల దేశాల వలే ఆంగ్ల బాషకు కూడా ఒక రకమైన ఆధిపత్య ధోరణికి మార్గం ఉంటుంది . ఆంగ్ల బాష పుట్టుకలోనే మోసం, దగా, ఆధిపత్యంతో కూడిన మూలాలు బలంగా ఉంటాయి . బలవంతంగా ఆంగ్ల బాషను యావత్ భారతీయులపై రుద్దుతున్నారు . ఆంగ్ల బాష , ఆంగ్ల దేశ సంప్రదాయాలకు బానిసలుగా మారుతున్న మన కార్పొరేట్ పాలకులు ఆ భాషతో అనేక కుంబకోణాలు , అనేక నేరాలకు కేంద్ర బిందువుగా చారిత్రిక స్థానం కైవసం చేసుకుంటున్నారు . ప్రపంచం మొత్తంగా జరిగే ప్రతి మోసం కు ప్రధాన చిరునామాగా ఆంగ్ల బాష కీర్తింప బడుతుందని ఆయన తీవ్ర ఆరోపణ చేసారు అనేక కార్పొరేట్ నేరగాళ్లు ఆంగ్ల బాషను అస్త్రంగా మార్చుకుని లక్షల కోట్లు ఆర్థిక నేరాలకు మార్గం చేసుకుంటున్నారు . ప్రతి అధికారిక మోసం , కుట్ర, దగా లకు ఆంగ్ల భాష వెన్నంటే ఉంటుంది . ప్రతి మోసానికి ఆంగ్ల బాష ఒక ఆయుధం వలే ఉంటుంది . ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే అధికార దుర్వినియోగ కార్యకలాపాలాన్ని ఆంగ్ల బాషను ప్రోత్సహించేదిగానే ఉంటుందని ఇందుకు అనేక బలమైన కారణంగా సైతం ఉంటాయి . మాతృ బాషలో పాలనా సంస్కారణలను అమలు చేస్తే మోసం చేయటం, మోసపోవటం అంత సులువైనది కాదు అని గుర్తించాలి . ప్రభుత్వ కార్యాలయాల్లో ఆంగ్ల బాషను రద్దు చేసి మాతృ బాషలను ప్రోత్సహించే విధంగా చట్టాలను సవరించాలని ఆయన కోరారు . ఆంగ్ల బాష మోసాలకు, కుంభకోణాలకు కేంద్ర బిందువుగా మారింది అనటంలో ఏ మాత్రం సందేహం లేదు . సామాన్యులకు , నిజాయితీగా బ్రతకటానికి ఏ మాత్రం పనికిరాని బాష ఆంగ్లం అని తెలిసి కూడా పాలకులు ఆంగ్ల బాష ను నెత్తిన పెట్టుకుని మోస్తున్నారు . అన్ని రకాల నేరాలకు ఒక భూతం వలే ఆంగ్ల బాష నడుస్తుంది .మాతృ బాషలో నిజాయితీ, గౌరవం, ప్రేమ, ఆప్యాయత, అనురాగం, స్వచ్ఛత, మమతానురాగాలు నిలువెత్తున కనపడుతుంటాయి . కసాయి తనంకు , ఆధిపత్యాల తోను ప్రపంచ వినాశనాన్ని కోరుకునే ఆంగ్ల బాషకు భారతీయులు పాతరేయాలని ఆయన తెలిపారు . ప్రభుత్వ కార్యాలయాల బోర్డులు అన్ని మాతృ బాష లోనే వుండే విధంగా ప్రభుత్వాలు చర్యలకు ఆదేశించాలి . ప్రభుత్వ కార్యకలాపాల అన్నింట ప్రతి చర్య కూడా మాతృ బాషను ప్రేమించే విధంగా ఉండాలి . ఆంగ్ల బాషను ఒక టీష్యు పేపర్ వలే వినియోగించుకోవాలి తప్ప నెత్తిన పెట్టుకుని పూజించరాదు . న్యాయస్థానాల్లో సైతం మాతృ భాషల్లోనే మొత్తం పూర్తి ప్రక్రియ జరిగే విధంగా సంస్కరణలు అమలు జరగాలి . అత్యున్నత భారతదేశ ప్రధాన న్యాయమూర్తులు సైతం అనేక సందర్భాల్లో మాతృ భాష ల్లోనే తీర్పులు వెలువడే విధంగా ప్రణాళికలు అమలు చేయటంపై ఉన్నత న్యాయస్థానం దృష్టి సారిస్తుందని చెప్పిన ఘటనలు వున్నాయి . భారతదేశ వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాల్లోను, న్యాయస్థానాల్లోను ఆంగ్ల బాష ను పూర్తిగా రద్దు చేసి మాతృ బాషలను అమలు చేసే విధంగా విప్లవాత్మక తిరుగుబాటు వస్తుందని , ఆంగ్లం వద్దు , మాతృ బాష ముద్దు అనే నినాదాన్ని దేశ వ్యాప్తంగా రగిలించాలి . ఆంగ్లం మాట్లాడటం అవమానం అనే రోజులు భారత్ లో మొదలవుతాయి. ముందు ముందు రోజులు ఆంగ్లం మాట్లాడటం అవమాన కరం అనే పరిస్థితులు భవిష్యత్ సమాజం నిర్దేశిస్తుంది . ముందు ముందు అఖండ భారత్ లో యావత్ ప్రజలు ఆలోచన చేస్తారు . యావత్ అఖండ భారతీయులు అందరు స్వదేశీ మాతృ బాష ఉద్యమాల్లో పాల్గొనాలని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ పిలుపు నిచ్చారు . సభకు అర్పిసి సీనియర్ సెక్యులర్ పెండ్యాల కామరాజు అధ్యక్షత వహించారు . ఈ సమావేశంలో అర్పిసి సెక్యులర్స్ సర్వశ్రీ డి వి రమణమూర్తి , సిమ్మా దుర్గారావు , దుడ్డే త్రినాద్ , వర్ధనపు శరత్ కుమార్ , వల్లి శ్రీనివాసరావు , గుడ్ల దుర్గా ప్రసాద్ , చల్లా సాంబశివరావు , బసా సోనియా , కాకర ప్రసాద్ , రెడ్డి స్వర్ణలత , కోట సుశీల , చల్లా దుర్గారావు , కందివలస రమణ , కందివలస హైమావతి , యర్రా బాల మురళి కృష్ణ , ముగ్గుల రాజేష్ , అల్లాడ రమేష్, సుంకర వెంకట భాస్కర రంగారావు తదితరులు పాల్గొనియున్నారు ..

# కాపులకు ప్రత్యేక స్థానం కల్పించి 5% రిజర్వేషన్ కల్పించాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేసిన భారతీయ కాపు సేన సభ్యులు



**ప్రత్తిపాడు (అఖండ భూమిని సెప్టెంబర్ 29 ):** గతంలో చంద్రబాబు నాయుడు కాపులకు 5% రిజర్వేషన్ అని అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగింది తర్వాత వచ్చిన వైసీపీ జగన్ గవర్నమెంట్ ఇది కేంద్రం పరిధిలో ఉంది అని చెప్పి దాని పక్కన పెట్టడం జరిగింది దానివల్ల కాపు జాతి ఎంతో నష్టపోయింది పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు కాపులు పెద్దన్న పాత్ర వహించాలి అని చెప్పటం దానికి కాపులు మొత్తం ఏకమై కూటమికి సపోర్ట్ చేయడం జరిగింది కూటమి ప్రభుత్వం వచ్చి ఇప్పటికీ సుమారు 16 నెలలు గడిచింది గతంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన 5% రిజర్వేషన్ అమలు కావట్లేదు దీన్ని వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేసి కాపులకి 5% రిజర్వేషన్ అమలు చేయాలని అదేవిధంగా ఎలక్షన్ టైం లో కాపు కార్పొరేషన్ ద్వారా కాపులకు ప్రతి సంవత్సరం 2000 కోట్లు నిధులు ఇస్తానని మాట ఇచ్చారు కానీ ఇప్పటికే 16 నెలలు అవుతుంది అంటే రెండవ సంవత్సరం కూడా వచ్చింది కానీ ఆ రెండు వేల కోట్లు అలాగే ఇప్పటికి నాలుగు వేల కోట్లు రిలీజ్ చేయాలని భారతీయ కాపు సేన విజ్ఞప్తి చేస్తుందిఅదేవిధంగా విదేశీ విద్య కూడా అమలు చేయాలని ప్రతి నియోజకవర్గంలో కాపు కళ్యాణ మండపాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ భారతీయ కాపు సేన జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావు జాతీయ మహిళా కన్వీనర్ వనంరెడ్డి భవాని భారతీయ కాపు సేన రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ మరియు రాష్ట్ర మీడియా అధ్యక్షులు సాలిపల్లి శివాజీ రాష్ట్ర యువత అధ్యక్షులు సైతిన నాగేశ్వరరావు భారతీయ కాపు సేన రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ బాదం లక్ష్మీకుమారి రాష్ట్ర కార్యదర్శి అడపా వేణుగోపాల్ భారతీయ కాపు సేన రాష్ట్ర అధికార ప్రతినిధి సుంకర గణేష్ కుమార్ కాకినాడ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి రోకళ్ళ లోవ వెంకటలక్ష్మి పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు టౌన్ మహిళా కార్యదర్శి కంకిపాటి దుర్గ ఈ కార్యక్రమంలో పాల్గొని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కి వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది

# కిందస్థాయి ఉద్యోగులను తన సొంత పనులకు వినియోగించుకుంటున్న మున్సిపల్ మేనేజర్ ఖండవల్లి రామకృష్ణ నిద్రపోతున్న పరిపాలన యంత్రాంగం




**యానం సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** యానం నియోజకవర్గం లో ఉన్న మున్సిపల్ కార్యాలయానికి సోమవారం ఉదయం సుమారు 11 గంటలకు మండపాక సత్యనారాయణ సమాచార సహచట్టం ద్వారా జవాబులు అడిగే పత్రమును ఇవ్వడానికి వెళితే,ఆ పత్రము తీసుకునే అత్తిలి రాజు అనే వ్యక్తి టేబుల్ దగ్గర లేకపోవడంతో అక్కడ ఉన్న పలువురిని అడగగా మున్సిపల్ కార్యాలయ మేనేజరు ఖండవల్లి రామకృష్ణను తీసుకుని మోటారు వాహనముపై బయటకు వెళ్లాడని చెప్పారు.అత్తిలి రాజు ఫీల్డ్ అధికారి కాదు, అటువంటి అప్పుడు మున్సిపల్ మేనేజర్ గా పనిచేస్తున్న ఖండవల్లి రామకృష్ణ ఎందుకు తీసుకువెళ్లాలి,అలాగే రామకృష్ణ కూడా ఫీల్డ్ అధికారి కాదు అతను కూడా 11 గంటల సమయంలో బయటకు వెళ్లడానికి వీలులేదు, యానం మున్సిపల్ కార్యాలయంలో ఎవరికి నచ్చినట్టు వారు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారని, సమాచార సహచట్టం పత్రమును మున్సిపల్ కార్యాలయంలో ఇవ్వడానికి మండపాక సత్యనారాయణ ఆ కార్యాలయంలో సుమారు 15 నిమిషాలుపాటు వేచి ఉండాల్సివచ్చిందని, ప్రజల సమయం 15 నిమిషాలు వృధా మరియు అత్తిలి రాజును తనసొంత ప్రయోజనాల కోసం వాడుకున్న ఖండవల్లి రామకృష్ణ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ కు ఫిర్యాదు చేస్తానని మండపాక సత్యనారాయణ తెలిపారు.

# జీఎస్టీ పై ఇంటింటి ప్రచారం చేస్తున్న బిజెపి మండల అధ్యక్షులు

సబ్బి కుమారస్వామి



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల జిల్లెడు పూడి గ్రామం లో భారతీయ జనతా పార్టీ నాతవరం మండల అధ్యక్షులు సబ్బి కుమారస్వామి సోమవారం జీఎస్టీ పై ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు జిఎస్టి తగ్గింపు పై ప్రజలకు వివరించడం జరిగింది . ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్ను వెసులుబాటు ఏ విధంగా తగ్గించింది వాటిని ప్రజలు అర్థం చేసుకొని కొనుగోలుదారుడుగా ఉన్న ప్రజలు ఇకపై ఏ వస్తువుపై పన్ను తగ్గింది వాటి యొక్క వివరములను గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ అధికారులు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు


# పెద్దిపాలెం గ్రామం లో స్వస్థ నారి స్వసక్త పరివార్ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ రాజా



**ప్రత్తిపాడు సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజు ప్రత్తిపాడు మండలంలోని పెద్దిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో "స్వస్థ నారి స్వసక్త పరివార్ అభియాన్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రజల ఆరోగ్య పరిరక్షణ, మహిళల ఆరోగ్య సంరక్షణ , గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రధాన లక్ష్యాలుగా ఈ కార్యక్రమం నిర్వహించారు.. గౌరవ శాసనసభ్యురాలు శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళల ఆరోగ్య సంరక్షణ, స్త్రీ-పురుష సమానత్వం, తల్లి పిల్లల ఆరోగ్యం వంటి అంశాల్లో అవగాహన పెంపొందించుకోవడం ఎంత ముఖ్యమో ఆమె ఈ సందర్భంగా వివరించారు. అలాగే ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రత కోసం అమలు చేస్తున్న పథకాలు, తీసుకుంటున్న చర్యలు, సంక్షేమ కార్యక్రమాలను కూడా ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అందరికీ ఆరోగ్యంపై అవగాహన కోసం వైద్య పరీక్షలు, సలహాలు, ప్రచార పత్రాలు కూడా ఈ కార్యక్రమం లో అందజేశారు'..

# అక్టోబర్ 1న అమ్మవారి ఊరేగింపు అన్నం తరం

అన్న సమారాధన కార్యక్రమం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండల కేంద్రంలో తాండవ కాలు కట్టిన వెలసిన శ్రీ శ్రీ శ్రీ శక్తి పంచాయతీ నల ఆలయంలో శ్రీదేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారికి అక్టోబర్ ఒకటవ తేదీ బుధవారం ఉదయం సారె ఊరేగింపు జరుగుచున్నది కావున భక్తులు భవానీలు గ్రామ ప్రజలు భక్తులు ప్రతి ఒక్క ఇంటి నుండి మీకు ఇష్టమైన వంటకాలు తయారుచేసి అమ్మవారి సారే ఊర్గింపులో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు తెలిపారు మరియు అదే రోజు మధ్యాహ్నం 11:00 నుండి అమ్మవారి గుడి ప్రాంగణం లో అన్న సంతర్పణ కార్యక్రమం జరుగుచున్నది కావున ఆ కార్యక్రమములో గ్రామ ప్రజలు భక్తులు భవానీలు పాల్గొని అమ్మవారి ప్రసాదం స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు

# డిజిటల్ బుక్ లో పేర్లు నమోదు చేయండి



**క్రిష్ణగిరి సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మండలంలో ఏ గ్రామంలోనైనా ఎవరి ద్వారా అయినా అన్యాయానికి గురైతే డిజిటల్ బుక్ లో వారి పేర్లను నమోదు చేసుకోవాలని మండల వైకాపా ఉపాధ్యక్షులు సుభాష్ కార్యకర్తలకు సూచించారు. సోమవారం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీ దేవమ్మ, ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకటరామిరెడ్డిల ఆదేశాలతో మండల కేంద్రమైన క్రిష్ణగిరిలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ డిజిటల్ బుక్ స్కానర్ పోస్టర్ ను వైకాపా నాయకులు విడుదల చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలులోకి వచ్చిన తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు వేధింపులకు గురి అవుతుండడంతో పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ స్కానర్ ను ప్రవేశపెట్టారని వైకాపా కార్యకర్తలు ఈ డిజిటల్ బుక్ లో పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు చిన్న షాలు, వైకాపా నాయకులు జయరాం రెడ్డి , రామళ్లకోట హుస్సేన్ సాహెబ్, చిన్నయ్య యాదవ్, శేఖర్,హనుమంతు, వడ్డె రాజు,బాల మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

# గుళ్ళపల్లిలో యజ్ఞ హాస్పిటల్ వైద్య శిబిరానికి విశేష స్పందన








**బాపట్ల జిల్లా క్రైమ్ బ్యూరో బిడుగు కృష్ణ సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండల కేంద్రంలోని గుళ్ళపల్లి గ్రామంలో యజ్ఞ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం అత్యంత ప్రజాదరణ విశేష స్పందన లభించిందని యజ్ఞ హాస్పిటల్ వైద్యులు డా. యజ్ఞ శ్రీకాంత్ డా. మాధవి డా. సి. పవన్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో గ్రామం లోని పరిసర ప్రాంతాల నుంచి 200 మందికి పైగా రోగులు హాజరై వైద్యులను సంప్రదించారు అని నిపుణులైన గుండె వైద్య నిపుణుడు డా. యజ్ఞ శ్రీకాంత్ బొల్లంకొండ స్త్రీల వైద్య నిపుణురాలు డా. మాధవి బొల్లంకొండ ఆర్థోపెడిక్ నిపుణుడు డా. సి. పవన్ కుమార్ రోగులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్సా సూచనలు అందించారు అని తెలిపారు రోగులకు అవసరమైన వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేయడంతో పాటు మందులు కూడా పూర్తిగా ఉచితంగా అందించడం శిబిరం విశేష ఆకర్షణగా నిలిచిందిఈ సందర్భంగా రేపల్లె నియోజకవర్గ టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ ప్రత్యేక అతిథిగా హాజరై యజ్ఞ హాస్పిటల్ వైద్యులు ప్రజలకు అందిస్తున్న సేవలను అభినందించారు ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు అమూల్యమైనవి యజ్ఞ హాస్పిటల్ చేస్తున్న సేవలు అభినందనీయమైనవి అని పేర్కొన్నారు హాస్పిటల్ ప్రతినిధులు మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సులభంగా నాణ్యమైన వైద్యసేవలు అందించడమే తమ ప్రధాన ధ్యేయమని, భవిష్యత్తులో మరిన్ని శిబిరాలను నిర్వహించి ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు యజ్ఞ హాస్పిటల్ బాపట్ల సంప్రదించవలసిన నంబర్: 9848649728

# శ్రీలలితాదేవి ఆలయంలో నున్న రాజశేఖర్ వెంకటసూర్య రమ్యశ్రీ తేజస్వి పెంటపాటి వేంకటేశ్వర రావు వరలక్ష్మి దంపతులు లక్ష కుంకుమార్చన



**యానం సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** యానం శ్రీలలితాదేవి నవరాత్రుల మహోత్సవ సందర్భంగా అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహించిన నున్న రాజశేఖర్ వెంకట సూర్యరమ్యశ్రీ తేజస్వి,పెంటపాటి వేంకటేశ్వరరావు వరలక్ష్మి దంపతులు శ్రీలలితాదేవి అమ్మవారికి లక్ష కుంకుమార్చన నిర్వహించారు..ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మానేపల్లి గణేష్ మాట్లాడుతూ శ్రీలలితాదేవి అమ్మవారికి మంగళకరమైన ద్రవ్యాలలో కుంకుమకు ఎంతో ప్రాధాన్యం ఉందని ఈ కుంకుమ ద్రవ్యముతో అమ్మవారికి అర్పించడం విశేష పాలదాయకమని లక్ష కుంకుమార్చన జరిపించుకోవడం వలన కష్టాలు తొలగిపోతాయని, సర్వశుభాలు కలుగుతాయని, అభీష్టాలు సిద్ధిస్తాయని, సుఖసంతోషాలు వెల్లివిరుస్తాయని, సంసారం వృద్ధిలోకి వస్తుందని,సంతాన సౌఖ్యం కలుగుతుందని, పూర్వజన్మదోషాలు తొలగిపోతాయని ఈ సందర్భంగా గణేష్ తెలిపారు.

# సామాజిక సేవలో ముందుండే జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ గండేపల్లి ఆసుపత్రికి ఫ్యాన్లు అందజేసిన జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్



**గోకవరం, సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** జనసేవే జనార్ధన సేవ అనే ధ్యేయంతో పలు కార్యక్రమాలు చేపడుతున్న జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ మరో మేలుకొలుపు కార్యక్రమానికి నాంది పలికింది. గండేపల్లి మండలం జెడ్. రాగంపేటలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి అవసరమైన ఫ్యాన్లను ఫౌండేషన్ తరఫున జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఈ రోజు అందజేశారు. ఈ సందర్భంగా నవీన్ ఆసుపత్రిలో చేరిన పేషెంట్లను ప్రత్యక్షంగా సందర్శించి, వారికి అందించే భోజన వసతులను పరిశీలించారు. ఆహారం నాణ్యతపై రోగుల సహాయకులతో మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. తరువాత మాట్లాడుతూ, "మన ప్రాంత ప్రజలకు అవసరమైన వనరులు అందించేందుకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఎల్లప్పుడూ ముందుంటుంది. ఈరోజు ఫ్యాన్లను అందించడం ఆ సేవలో భాగమే. త్వరలోనే ఆసుపత్రికి వచ్చే పేషెంట్ల సహాయకుల కోసం ఉచిత భోజన వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం," అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ఎస్.వి.ఎస్. అప్పలరాజు, జీను మణిబాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, వైద్యులు ప్రణీత్, పీలా మహేష్, బో. దిరెడ్ల సుబ్బారావు, రాయి సాయి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ సీనియర్ నేత తురస సుబ్బారావును పరామర్శించిన కారం సీతారామన్నదొర (ఢిల్లీ బాబు)



**రంపచోడవరం, సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, దేవిపట్నం మండలం ఆర్అండ్ఆర్ కాలనీకి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు, 2019లో రంపచోడవరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన తురస సుబ్బారావు ఇటీవల అనారోగ్యానికి గురైన విషయం తెలిసిందే. రాజమహేంద్రవరంలోని బొల్లినేని ఆసుపత్రిలో చికిత్స పొందిన ఆయన ఆరోగ్యం క్రమంగా కోలుకుని స్వస్థలానికి తిరిగి చేరుకున్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలిసిన బీజేపీ నేత కారం సీతారామన్నదొర (ఢిల్లీ బాబు) ఆదివారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. సుబ్బారావుతో ఆత్మీయంగా మాట్లాడి, సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని పార్టీ కార్యకలాపాల్లో మరింత చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఢిల్లీ బాబు మాట్లాడుతూ %-% "తురస సుబ్బారావు బీజేపీకి కష్టకాలంలోనూ అండగా నిలిచిన సీనియర్ నాయకుడు. ఆయన ఆరోగ్యంగా ఉండి మరిన్ని సేవలు చేయడం పార్టీకి బలాన్నిస్తుంది" అని తెలిపారు. పరామర్శ కార్యక్రమంలో ఆదివాసీ జేఏసీ నాయకుడు ఎలగాడ నాగేశ్వరరావు, బీజేపీ నాయకులు కుండ్ల కృష్ణరెడ్డి, అయినాల వెంకటేశ్వరరావు, సారపు వీర ప్రతాప్ దొర, కారం చిన్నబ్బాయి దొర, కొనుతురి రవితేజ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజలు సుబ్బారావును చూసేందుకు విచ్చేయడం, ఆయన ఆరోగ్యంగా కనిపించడం అందరినీ ఆనందానికి గురిచేసింది.

# వివాహిత మహిళ అదృశ్యం



**క్రిష్ణగిరి సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని అమకతాడు మజార కర్లకుంట గ్రామానికి చెందిన చాకలి మహేష్ భార్య శిరీష అనే వివాహిత మహిళ అదృశ్యం అయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు. తుగ్గలి మండలం రాంపురం గ్రామానికి చెందిన చాకలి పులికొండ కూతురు శిరీషతో కర్లకుంట గ్రామానికి చెందిన చాకలి మహేష్ కు ఇచ్చి వివాహం జరిపించారు. ఈనెల 28వ తేదీ మధ్యాహ్నం శిరీష ఇంటికి తాళం వేసి ఎవరికీ చెప్పకుండా కనిపించకుండా పోయింది. దీంతో కుటుంబ సభ్యులు శిరీష ఆచూకీ కోసం వారి బంధువులు, తెలిసిన వారందరితో ఆమె ఆచూకీ కోసం విచారించి చుట్టుపక్కల సమీప ప్రాంతాల్లో గాలించిన జడ తెలియలేదు. కూతురు కనిపించకుండా పోవడంతో శిరీష తండ్రి చాకలి పులికొండ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఎస్సై జి. కృష్ణమూర్తి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ వివాహిత మహిళ గురించి ఎవరికైనా ఆచూకీ తెలిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై ప్రజలను కోరారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన ఆలమూరు ఎస్సై జి నరేష్.



**ఆలమూరు, సెప్టెంబర్ 29(అఖండ భూమి న్యూస్):**ఆలమూరు మండలం జొన్నాడ నుండి కపిలేశ్వరపురం వెళ్లే గోదావరి ఏటి గట్టు రోడ్డులో ఆలమూరు ఎస్సై జి.నరేష్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు సోమవారం సాయంత్రం నిర్వహించారు. ద్విచక్ర వాహనాలను ఆపి డ్రంక్ అండ్ డ్రైవ్ చెకింగ్ చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపైన, వాహనాలకు అనుమతి పత్రాలు డ్రైవింగ్ లైసెన్సు లేకపోయినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ జి.నరేష్ హెచ్చరించారు. హెల్మెట్ ధరించి వాహనం నడపాలని తగు సూచనలు చేశారు.ఈ తనిఖీల్లో ఆలమూరు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేటీఆర్ ను కలిసిన మదర్ డైరీ డైరెక్టర్ భాస్కర్...



**రాజపేట సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలో పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం మదర్ డైరీ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన సంధిల భాస్కర్ గౌడ్ సోమవారం నాడు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి లతో కలిసి హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ సందిల భాస్కర్ గౌడ్కు శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, యాదగిరిగుట్ట మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, రాజపేట మండల అధ్యక్షులు షర్టు తిరుమలేష్, తాజా మాజీ ఎంపీపీ గోపగాని బాలమని యాదగిరి గౌడ్, సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ మాజీ డైరెక్టర్ చింతలపూరి వెంకట్రాంరెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్రగోకుల జస్వంత్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుర్రం నరసింహులు, మాజీ సర్పంచులు రామిండ్ల నరేందర్, మాడొత్ రాముల నాయక్, లక్ష్మణ్ నాయక్, పాల సంఘం చైర్మన్లు నీల బిక్షపతి, బాలరాజు రెడ్డి, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ ఒగ్గు బిక్షపతి, నాయకులు ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు....

## రైతు బజార్ అధికారిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి డిమాండ్....



**భువనగిరి సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో గల రైతు బజార్లో ప్రభుత్వ ఉద్యోగిగా (సూపరిండెంట్) విధులు నిర్వహిస్తున్న అఫ్జల్ పై షాపు యజమానులు దాడి చేసి, దుర్భాషలు ఆడడం సమంజసం కాదని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మందడి ఉపేందర్ రెడ్డి అన్నారు. అఫ్జల్ పై దాడి చేసిన వారిని చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అఫ్జల్ పై విచక్షణారహితంగా దాడి చేయడంతో స్పృహ కోల్పోయి, కింద పడడంతో అతనిని హుటాహుటిన హాస్పిటల్కు తరలించి, చికిత్స అందిస్తున్నారని అన్నారు. విషయం తెలుసుకున్న ఆయన టీఎన్జీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులను హాస్పిటల్కు పంపించి, అఫ్జల్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉద్యోగులకు టీఎన్జీవో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఉద్యోగుల జోలికి ఎవరు వచ్చినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు పునరాలతో కాకుండా ఉండేందుకు నిధితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.....

## బిఎస్పి నూతన జిల్లా అధ్యక్షుడిగా లింగస్వామి ఎన్నిక



**ఆలేరు సెప్టెంబర్ 29. (ఆఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) జిల్లా నూతన అధ్యక్షులుగా మోట కొండూరు మండలంలోని నాంచారి పేట గ్రామానికి చెందిన గంధమల్ల లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నాడు ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఎస్పీ జాతీయ, రాష్ట్రస్థాయి సమావేశం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని శుభం గార్డెన్లో నిర్వహించారు. ఈ సమావేశానికి బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం కోసం అన్ని వర్గాల ప్రజలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. దళిత, బడుగు, బలహీనవర్గాలపై దాడులు అధికం అయ్యాయని అన్నారు. లింగస్వామి 2019లో సామాన్య కార్యకర్తగా డీఎస్పీలో చేరి, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యునిగా విజయం సాధించి, మండల, నియోజకవర్గ, జిల్లా ఉపాధ్యక్షులుగా, ఇంచార్జిగా పనిచేశారని తెలిపారు. ఈ సందర్భంగా లింగస్వామి మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యలపై పోరాడుతూ, పార్టీని బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు. బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారమే బీఎస్పీ ధ్యేయంపులి అన్నారు. తన ఎన్నికకు సహకరించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు...


## అధికారం కోసం పార్టీలోకి వచ్చిన వాళ్లకు అవకాశం ఇవ్వద్దు

### మాజీమంత్రి జీవన్ రెడ్డి....



**కరీంనగర్ సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** గత పదేళ్లు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలను ఇబ్బందులు పెడుతున్న ఇటీవల కాంగ్రెస్ పార్టీలో అధికారం కోసం చేరిన నాయకులకు అధిష్టానం ప్రాధాన్యత ఇవ్వొద్దని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తమకు అధిక ప్రాధాన్యత ఉంటుందని భావించిన నిజమైన కార్యకర్తలకు తినే టైంలో, మరొకడు కొంచెం గుంజుకున్నట్లుగా ఉందని చెప్పారు. అభివృద్ధి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యే తీరుతో పాటు, కాంగ్రెస్ పార్టీ నాయకుల విధానాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నంత మాత్రాన అభివృద్ధి జరగదు, చేయరాదు అనేది తప్పుడు సంకేతం అని అన్నారు. 2014లో సీఎం హోదాలో కేసీఆర్ కరీంనగర్లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తే, జగిత్యాల అభివృద్ధి నేపథ్యంలో బోర్నపెల్లి, చిన్నపిల్లల వంతెన మంజూరు చేయాలని తాను కోరిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. తాను కుదిరిన వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి కేవలం ఐదు నిమిషాల వ్యవధిలోనే 70 కోట్లు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు. ప్రస్తుతం రాజకీయాలలో ఉన్న నాయకులు తమ రాజకీయ స్వార్థం కోసం పార్టీలు మారడం అలవాటుగా మారిందని ఆరోపించారు. పార్టీలు మారిన వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు....

## మోగిన స్థానిక సంస్థల ఎన్నికల నగారా



**ఆలేరు సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ఎన్నికల సంఘం నగర మోగించింది. ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన షెడ్యూల్ను రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం నాడు అధికారికంగా విడుదల చేసింది. ముందుగా ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపింది. అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం ఐదు దశల్లో జరుగుతున్నట్లు ఆమె ఈ సందర్భంగా ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5749 ఎంపీటీసీ, 656 జడ్పీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 12,73 గ్రామపంచాయతీలు, 1,12,288 వాటిలో ఎన్నికల నిర్వహించనున్నట్లు చెప్పారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేస్తామని అన్నారు. అక్టోబర్ 9 నుంచి ఎంపీటీసీ, జడ్పిటిసి స్థానాలకు నామినేషన్ల స్వీకరిస్తామని చెప్పారు. అక్టోబర్ 23న తొలిదశ, 27న రెండో విడత ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామపంచాయతీలకు తొలి విడత ఎన్నికలు అక్టోబర్ 31, రెండో విడత నవంబర్ 4, నవంబర్ 8న మూడో విడత ఎన్నికల నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. పోలింగ్ పూర్తయిన రోజే గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు జరగనుందని అన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యుల ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.....

# గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు డిమ్స్ పరిష్కరించాలని మెమొండరము అందజేశారు





**పుల్లల చెరువు సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులు ప్రతిసారి ఇంటింటికి తిరిగి విధులు నిర్వహించడం వలన క్షేత్రస్థాయిలో తీవ్ర అవమానాలకు గురవుతున్నాం మరియు తద్వారా ఉద్యోగుల ఆత్మగౌరానికి భంగం కలుగుతుందని పుల్లలచెరువు మండల సచివాలయ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు.. ఎమ్మార్వో కార్యాలయం లో డిటి పుల్లారెడ్డి కి ఎంపీడీవో సంజీవరావు కు మెమొండరము మండల సచివాలయ సిబ్బంది అందజేశారు వివరాల్లోకి వెళితే. ఇంటికి తిరిగి నిర్వహించే సర్వేలు మరియు ఇతర పనుల నుండి విముక్తి కల్పించాలని గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగులను మాతృ శాఖలకు అప్పగించాలని సమయపాలన లేని ఒత్తిడితో కూడిన విధులు నుండి విముక్తి కల్పించాలని మరియు ఆదివారాలలో కూడా బలవంతపు వీధులు నిర్వహిస్తున్నారని వారు వాపోయారు.. నోష్నల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి.ఆరు సంవత్సరాల పాటు ఒకే క్యాడర్లో సర్వీస్ చేసిన వారికి %ూూ% ప్రకారం స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలి.గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రస్తుతం అమలు అవుతున్న రికార్డు అసిస్టెంట్ క్యాడర్ ను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ కు మార్పు చేయాలి.అన్నీ విభాగాల వారీగా ప్రమోషన్ ఛానల్స్ ఏర్పాటు చేసి జిల్లాల వారీగా సీనియారిటీ జాబితా విడుదల చేయాలి. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు స్టేషన్ సీనియారిటీ ఆధారంగా పారదర్శక బదిలీలు జరిగే ప్రత్యేక విధి విధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులవిడుదల చేయాలిరాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1.25లక్షలమంది గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పై సమస్యల పై తీవ్ర మనోవేదనకు గురవుతూ ఆందోళన చెందున్న నేపథ్యంలో ఉద్యోగుల మనోకాంక్షలకు అనుగుణంగా ది:08-09-2025 నుండి 15రోజుల్లోగా పరిష్కారం చూపగలరని అభ్యర్థిస్తున్నాం. అని వారు అన్నారు.

# రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక ఆదివాసి జిల్లా ఏర్పాటు చేయాలని ప్రజా సంఘాల డిమాండ్





**రంపచోడవరం, సెప్టెంబర్ 29బీ (అఖండ భూమి న్యూస్):** రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక ఆదివాసి జిల్లాను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విస్తృత సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు బీజం వేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సంతకాల సేకరణ బోర్డుపై ఆయన తొలి సంతకం చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం నుండి ఫారెస్ట్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి, కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్నవారితో పాటు తండాల నుండి వచ్చిన అనేక మంది ఆదివాసీలు కూడా సంతకాల సేకరణలో పాల్గొన్నారు.కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ "జిల్లా పునర్విభజనలో గత ప్రభుత్వం అరకు పార్లమెంట్ పరిధిలోని కొన్ని ప్రాంతాలను కలిపి అల్లూరి సీతారామరాజు జిల్లా ఏర్పాటు చేసింది. అయితే ఎటపాక, చింతూరు, దేవీపట్నం వంటి దూర ప్రాంతాల నుండి పాడేరు కేంద్రానికి చేరుకోవడం కష్టసాధ్యమైపోతోంది. పరిపాలన ప్రజలకు చేరువ కావాలంటే రంపచోడవరం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాల్సిందే. ఇదే ప్రజల డిమాండ్" అని తెలిపారు. ఆయన ఇంకా మాట్లాడుతూ, "ప్రస్తుతం ప్రభుత్వం జిల్లాల పునర్విభజనపై ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రంపచోడవరం, పోలవరం నియోజకవర్గాల ఆదివాసి మండలాలను కలిపి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతున్నాం. అదేవిధంగా ఉమ్మడి గోదావరి జిల్లాలోని సబ్ ప్లాన్ గ్రామాలను కూడా ఈ జిల్లాలో విలీనం చేయాలి. పోలవరం ప్రాజెక్టు పూర్తయిన తరువాత రాకపోకలు సులభమవుతాయి కాబట్టి రెండు ప్రాంతాల ఆదివాసులను ఒకే జిల్లాలో సమీకరించడం సమంజసం అవుతుంది" అన్నారు. "ఈ ప్రత్యేక జిల్లాతో పరిపాలన సౌలభ్యం కలగటమే కాకుండా ఆదివాసి సంక్షేమ చట్టాల అమలు మరింత సమర్థవంతంగా జరుగుతుంది. ఆదివాసుల అభివృద్ధి, భద్రత, సంక్షేమం కోసం రంపచోడవరం జిల్లా కావడం అత్యవసరం" అని వీరాంజనేయులు గట్టిగా విన్నవించారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఆర్ సి ఎస్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు వల్లూరి రాజబాబు, బి. రమేష్, ఏఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, పిడిఎస్యు (వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితి సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం కన్వీనర్ డొక్కులూరి సంగీత, రెడ్డి దుర్గాదేవి, భాను తదితరులు హాజరయ్యారు. డొక్కులూరి సంగీత కన్వీనర్, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి)

# భద్రాచలంలో ఆదివాసీల 'ధర్మయుద్ధం' విజయవంతం లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఏక స్వరం





**రంపచోడవరంనియోజకవర్గం, సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా లంబాడా (సుగాలి%-%బంజారా) కులాలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి సంఘాలు పిలుపునిచ్చిన "ఆదివాసి ధర్మయుద్ధం" భద్రాచలంలో విజయవంతంగా నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నలుమూలల నుండి వేలాదిమంది ఆదివాసీలు తరలి వచ్చి ఈ సభలో పాల్గొన్నారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ప్రకటనలో తెలిపారు %-% "నిజమైన ఆదివాసీల హక్కులు, రిజర్వేషన్లు, అవకాశాలు లంబాడాలు అక్రమంగా దోచుకుంటున్నాయి. చట్టబద్ధత లేని వారికి గత కొద్ది దశాబ్దాలుగా రాజకీయ పక్షపాతం వల్ల ఎస్టీ హక్కులు కల్పిస్తున్నారు. ఇది అసలు ఆదివాసీల పట్ల పెద్ద అన్యాయం" అని ఆవేదన వ్యక్తం చేశారు. సారపాక నుండి భద్రాచలం వరకు ఆదివాసి యువకులు, యువతులు తమ సంస్కృతి, సంప్రదాయాలతో ఆటపాటలతో భారీ ర్యాలీగా తరలి వచ్చారు. సభ వేదికపై నినాదాలు మార్మోగాయి. "లంబాడాలు ఎస్టీ కారు %-% నిజమైన ఆదివాసీలకు న్యాయం చేయాలి" అన్న స్వరాలే అక్కడ ప్రతిధ్వనించాయి. కుంజ శ్రీను మరింత తీవ్రంగా మాట్లాడుతూ %-% "లంబాడీలు నాన్ ట్రైబల్స్, ఇప్పుడున్నత కులాల కంటే అన్ని రంగాల్లో ముందున్నారు. అలాంటి వారిని అమాయక ఆదివాసీల జాబితాలో చేర్చడం, నిజమైన గిరిజనుల రాజ్యాంగ హక్కులను దోచిపెట్టడం ఘోర అన్యాయం. ప్రభుత్వం వెంటనే లంబాడాలు ఎస్టీ కాదని ప్రకటించకపోతే, ఈ ఉద్యమం రాష్ట్ర రాజధానుల నుండి జాతీయ రాజధాని వరకు మరింత ఉధృతం అవుతుంది" అని హెచ్చరించారు. ఈ ధర్మయుద్ధం సభ విజయవంతం కావడంలో కృషి చేసిన అన్ని ఆదివాసి సంఘాలకు, వేలాదిగా తరలి వచ్చిన సోదర సోదరీమణులకు కృతజ్ఞతలు తెలుపుతూ %-% "నిజమైన ఆదివాసి ఐక్యతే మన బలం" అని కుంజ శ్రీను స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి పలు ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు కూడా హాజరుకావడం హర్షణీయమని ఆయన అభిప్రాయపడ్డారు.





ఆంధ్రప్రదేశ్ నుండి రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు, అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏలూరు జిల్లా సహా అనేక ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసి సంక్షేమ పరిషత్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమలలో గరుడ సేవలో పాల్గొన్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మణి దంపతులు %-% లక్షలాది భక్తులతో అఖండ భక్తి వాతావరణం







**గోకవరం, సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా తిరుమలలో గరుడ సేవ భక్తి శ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. స్వామివారు గరుడ వాహనంపై తిరువీధుల్లో విహరించగా, లక్షలాదిగా భక్తులు తరలి వచ్చి ఆ మహోత్సవాన్ని తిలకించారు.ఈ మహద్ఘటనలో టిటిడి చైర్మన్ బి.ఆర్. నాయుడు, టిటిడి ఈవో అనిల్కుమార్ సింఘాల్ తో పాటు టిటిడి బోర్డు సభ్యులు, జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు పాల్గొన్నారు. బోర్డు సభ్యులందరూ గరుడ వాహనాన్ని భుజాలపై మోసి తిరువీధుల్లో ఊరేగించడం విశేషంగా నిలిచింది. జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ %-% "తిరుమల మాడ వీధుల గ్యాలరీలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. గరుడ సేవను దర్శించేందుకు ఇప్పటికే లక్షలాది మంది చేరుకున్నారు. ఉదయం నుంచి గ్యాలరీల్లో కూర్చున్న భక్తులకు



నిరంతరాయంగా అన్నప్రసాదాలు పంపిణీ చేస్తున్నాం. మాడ వీధులకు వెలుపల నిలబడ్డ భక్తులకు కూడా గరుడ వాహన సేవ దర్శనం కల్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టాం" అని తెలిపారు. అలాగే ఆయన మరింతగా వివరించుతూ %-% "ప్రతి ఒక్క భక్తుడికి స్వామివారి గరుడ వాహన సేవ దర్శనం అందేలా ఏర్పాట్లు చేశాం. మూలవిరాట్ దర్శనం కోసం వేలాదిమంది క్యూ లైన్లలో నిరీక్షిస్తున్నారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వడమే లక్ష్యంగా అన్ని ప్రత్యేక దర్శనాలను రద్దు చేసి, సర్వదర్శనం ద్వారా మాత్రమే భక్తులను అనుమతిస్తున్నాం" అని స్పష్టం చేశారు. భక్తుల గాత్ర నినాదాలు, హారతులు, మంగళ వాయిద్యాల మధ్య తిరుమల తిరువీధులు ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగాయి.

# అక్టోబర్ 6న నిర్వహించే పెన్షన్ దారుల సభకు మందకృష్ణ మాదిగ రాక....




ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు చంద్ర స్వామి వెల్లడి....



**రామన్నపేట సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** చేత పెన్షన్ దారుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 6న యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్న పెన్షన్ దారుల సభకు పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ చెప్పారు. సోమవారం నాడు రామన్నపేట మండల కేంద్రంలోని తపాలా కార్యాలయం, గాంధీ చౌక్ కాలనీలలో చేయూత పింఛన్దారుల సమావేశాలు వేరువేరుగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వికలాంగులకు 6000 పెన్షన్లను పెంచి, వృద్ధులు, వితంతువులు, ఇతర ఆసరా పెన్షన్ దారులకు 4000 రూపాయలను పెంచి, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. నూతనంగా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే మంజూరు చేయాలని కోరారు. అక్టోబర్ 6న నిర్వహిస్తున్న చేయూత పెన్షన్ దారుల సన్నాహక సభకు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సభకు పెన్షన్ దారులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేయూత ఫంక్షన్ దార్ల నాయకులు ముగ్గు రాములు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, తొలితరం ఎంఎస్పి సీనియర్ నాయకులు ఈర్లపల్లి మల్లన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మేడి కృష్ణ మాదిగ, సీనియర్ నాయకులు బొడ్డు శంకర్ మాదిగ, విహెచ్పిఎస్, చేయూత పెన్షన్ దార్ల సంఘం నాయకులు నల్ల రంగయ్య, కళ్ళే రాములు, మోతే యాదయ్య, కొమ్ము నరసయ్య, షాజహాన్, గంగాపురం అంజయ్య, పెండెం బ్రహ్మయ్య, బచే యాదయ్య, పల్లపు మల్లయ్య, రాపోలు సత్యనారాయణ, కొమ్ము వెంకటమ్మ, గండికోట ప్రమీల, గొలుసుల సత్తమ్మ, మోతే ఉప్పలమ్మ, గాదే దేవకమ్మ, తాజోజు సత్తమ్మ, కొమ్ము సుశీల, తదితరులు పాల్గొన్నారు.....

# సద్దుల బతుకమ్మ పండు గ విశిష్టత .. !







**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29,(అఖండ భూమి న్యూస్):** బతుకమ్మ పండుగ తెలంగా ణకే పరిమితమైన ప్రకృతి పం డుగ.ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి 9 రోజులు జరుపుకుంటారు.తెలంగాణ ఉద్యమంలో దీని ప్రాధాన్యత పెరిగి రాష్ట్ర పండుగగా జరుపు కుంటున్నాం పువ్వులనే పూ జించే విధానం ఈ పండుగ విశిష్టత.గత వెయ్యి సంత్సరా ల నుండి బతుకమ్మ ను గౌరిగా పూజిస్తున్నారు తెలంగాణ ప్రజలు.వర్షాకాలం చివరలో శీ త కాలం ప్రారంభలో వస్తుంది దసరా కు ఒక్కటి రెండు రోజు ల తేడాలో వస్తుంది.తెలంగాణ ఉద్యమంలో ఒక ఉత్తేజం కల్గిం చి రాష్ట్ర సాధనలో కీలక పాత్ర వహించింది.నేడు విదేశాల్లో సైతం ఆడుతున్నారు విమల అక్క వామపక్ష భావజాల0 ఉన్నవారు బడుగుల బతుక మ్మ ప్రాచుర్యంలోకి తెచ్చారు. ఒకప్పుడు రెడ్డిల బతుకమ్మ, కాపుల బతుకమ్మ ,కుర్మోళ్ల బతుకమ్మ అంటూ కులాల వారిగా ఉండేవి. కొన్ని కులాలు వారు ఎస్.సి ఎస్.టిలుఆడేవా రు కాదు.నేటి ఉద్యమ ఫలితం గా వారి వారి అస్తిత్వపు గీటు రాయిగా మరి బతుకమ్మ అం దరి పండుగ అయింది ఈ పండుగకు రెండు కథలు ప్రాచు ర్యం లో ఉన్నాయి. బట్టు రాజు చోళ దేశాన్ని పారిపాలించే వా రు అందులో ధర్మంతో కూడిన వాడు.ఒకయుద్ధంలోఅన్నికోల్పో యి భార్య సత్యవతి తో అడవులకువెళ్లినడు.మహాలక్ష్మిని తపస్సుతో మెప్పించె ను.అప్పుడు సాక్షిత్కరించిన లక్ష్మిమి నీకు ఏమి వరం కావా లని కోరింది.నీవే నా గర్భం లో జనించాలని కోరగాసమ్మతించి తదస్తూ అని ఆరోగ్యం గా బతుకమ్మ అని దివించింది. బతుకు మ్మ గా పిలుచుకొని తిరిగి వారి రాజ్యాన్ని పొంది ఆనందంగా జీవించారు క్రీస్తు శకం 997 వేములవాడ చాళుక్యులు పారిపాలించే వారు. వారు వేములవాడ రాజరాజేశ్వరుణ్ణి బాగా ఆరా ధించే వారు ఆపదలో ఉన్న ప్పుడు వారు రాజేశ్వరి మాత ను ప్రార్థించే వారు .స్వయంగా క్రీస్తు శకం 1006 బారి శివ లింగాన్ని ప్రతిష్టించారు.నిజాం నవాబుల దురగతలను జాన పదుల రూపంలో స్త్రీలు పాడు కునే వారు.తమ్రశమనుహక్కు లను లిపిలేనిపాటలుజనపధా ల రూపంలో పాడుకునే వారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత బతుకమ్మచీరలపంపిణీ,తెలంగాణ జాగృతి ద్వారా కవిత అద్వర్యం లో విశ్వవ్యాప్తితం అయ్యింది.ఈ పండుగ నేడు పోటపోటీగాజరుపుకుంటున్నారు. ఆ రోజు భక్తి శ్రద్ధలతో జరుపుకుంటే నేడు బతుకమ్మ ఆడే తీరే మారింది.డి.జె పాట లకు అనుగుణంగా విభిన్న స్టెప్పుల తో ఆడుతున్నారు. చింతపండుపులుపుసద్ది,కరియలు,కొబ్బరి సద్ది వీలును బట్టి 5 రకాల సద్దులు చేస్తా రు.అష్టమి రోజు గ్రామ కూడ లిలో పేర్చి ఊర్లో డప్పు చప్పు ట్లతో బతుకమ్మలు ఒకదగ్గర పెట్టి ఆడి గ్రామ చెరువులో నిజ్జనం చేసి ముత్తైదువులు ఒక్కరు ఒక్కరు వాయినాలు ఇచ్చుకుంటారు. పెళ్లి అయిన ఆడపిల్లలను ఇంటికి అతితు లుగా పిలుచుకొని చీర సారె పెడతారు.ఒక అస్తిత్వ ప్రతికై ప్రకృతి ఎన్నో ఇచ్చింది తిరిగి దానికే ఇవ్వాలి అనే స్పృహను బతుకమ్మతెలుపుతుంది.బతుకు నేర్పేఅమ్మబతుకమ్మ.రేపటి తారనికి జాగ్రత్తగా నేర్పుదాం ఆరోగ్య, ఐశ్వర్య,ఉద్యమ, సంస్కృతి నేపథ్య0 గల బతు కమ్మ సాంఘికఅసమానతలకు దూరంగా సమాజాన్ని ఏకత్వా నికి తెచ్చింది అనేదానిలో సందేహం లేదు. కెనాల దేశంలో బతుకమ్మ పండుగను కెనడా టొరెంట్ లోని ఒంటరిగా లోని 150 గ్రేట్ ఇన్ ఆల్ లో తెలుగు కుటుంబాలు బతుకమ్మ వేడుకలను నిర్వహించుకున్నారు. కామారెడ్డికి చెందిన ఫిజియోథెరపీ డాక్టర్ సాహితి వైద్య కుటుంబం తెలుగువారిలో బతుకమ్మ ఆడి పాడినారు.

# ప్రకృతిని ప్రేమించి, ఆస్వాదించడమే బతుకమ్మ పండుగ.....




మున్సిపల్ కమిషనర్, సిఐల వెల్లడి...




**ఆలేరు సెప్టెంబర్ 29.(అఖండభూమి న్యూస్):** ప్రకృతిని ప్రేమించి, ఆస్వాదించి, పర్యావరణాన్ని రక్షించడమే బతుకమ్మ పండుగ అని ఆలేరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, సిఐ యాలాద్రిలు అన్నారు. సోమవారం నాడు సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని దుర్గామాత సమీపంలోని పెద్ద వాగులో మహిళలు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రానికి చెందిన ప్రేమ సేవా సదనం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళలకు వాయనాల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాధించి, భక్తిశ్రద్ధలతో మహిళలు పూజించే పెద్ద పండుగ బతుకమ్మ పండుగ అని అన్నారు. ప్రకృతికి సంబంధించిన తంగేడు పూలు, గునుగు పువ్వు, ముత్యాలపువ్వు, బంతి, చేయమంతి, తదితర పూలను సేకరించి, బతుకమ్మగా పేర్చి, మహిళలు ఆనందంగా జరుపుకునే గొప్ప పండుగ అని చెప్పారు. తెలంగాణకు బతుకమ్మ పండుగ కోలమానం అని అన్నారు. మనసును, నీళ్లను, ప్రకృతిని శుద్ధి చేసే ఆనందాల పండుగ బతుకమ్మ పండుగ అని వివరించారు. ప్రతి సంవత్సరం ప్రేమ సేవాసదనం సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు వాయనాలు పంపిణీ చేయడం గర్వనీయమని అన్నారు. గత పాతిక సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం గొప్ప విషయంగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త బండిరాజుల శంకర్, ప్రేమ సేవాసదనం వ్యవస్థాపకులు, మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు, డైరెక్టర్ కుర్షిద్ పాషా, మాజీ ఇంచార్జి సర్పంచ్ సందుల సురేష్, తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గుత్తా శమంత సీతారాం రెడ్డి, నాయకులు జూలుకుంట్ల రామ్గోపాల్ రెడ్డి, మహమ్మద్ బాబు, చెక్క పరుశురాములు, కోరుకొప్పుల మల్లేశం, దూడం మధు, జానకి, మున్నీ బేగం, కుర్సిదా, పహిజా, సత్పాల్, బజ్జూరి రవి, అనిత బాయి, చింతకింది మహేష్, మహిళలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# భీమ్గల్ పట్టణ కేంద్రంలో మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్న బతుకమ్మ పండుగ

**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ పట్టణ కేంద్రంలో సోమవారం నాడు బతుకమ్మ వేడుకలు మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది పట్టణంలోని మూడో వార్డులోని నంది గుడి వద్ద భీంగల్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండగ ఏర్పాట్లు చేయడం జరిగిందని భీంగల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో లైటింగ్ మరియు సౌండ్ సిస్టం మరియు కుర్చీలు మరియు సైడ్ వాళ్ళు మరియు ఎల్ఈడి స్క్రీన్ మరియు గ్రీన్ మ్యాట్లు మరియు తాగడానికి మంచినీరు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. బతుకమ్మ పండుగ వచ్చే ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే గురువారం జరగనున్న దసరా ఏర్పాట్లు పూర్తి చేయాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ప్రజా ప్రతినిధులతో కలిసి బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు ఈ కమిషనర్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ అంటే ఆడపడుచులకు ఎంతో ఆనందంగా నిర్వహించే పండుగని పండుగలకు ఆ రాజకీయాలకి అతీతంగా కలిసి మెలిసి జరుపుకున్నప్పుడే పండుగని ఆయన ప్రతి నాయకుడు ఈ వర్గాలు చూడకుండా కలిసిమెలిసి జరుపుకునేటిది పండుగని తెలిపారు పట్టణ ప్రజలకు బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు సోమవారం నాడు భీంగల్ మున్సిపల్ సిబ్బందికి దసరా పండుగ కానుకగా సిబ్బందికి బట్టల పంపిణీ చేశారు కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేందర్ వార్డ్ ఆఫీసర్లు ఓంకార కొంద్ర హరీష్ మున్సిపల్ సిబ్బంది ప్రజాప్రతినిధులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## సిరి బోయినవారి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో... బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ మియాపూర్ , శ్రీ సాయి నగర్ కాలనీ,ఎస్ కే. ఎం. లక్సరీ హెూమ్స్ లో ఫ్లాట్ నెంబర్ 301. సిరిబోయిన పద్మావతి వెంకటరమణ దంపతుల నూతన గృహ ప్రవేశ శుభ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరమణ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహము అనేది ప్రతి వ్యక్తి కళ అని ఆ కలను నెరవేర్చుకున్న సిరిబోయిన వెంకటరమణ దినదినాభివృద్ధి చెందాలని ఆనందంగా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు హాయిగా గడపాలని అన్ని విధాల ఎదగాలని అన్నారు. గోకుల్ యూత్ యాదవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు నర్సు శ్రీధర్ యాదవ్, కెపిహెచ్బి యాదవ సంఘం పెద్దలు రిటైర్ జడ్జి రాజయ్య, వెంకటేశ్వర్లు యాదవ్, ఆర్మీ రిటైర్ వెంకటేశ్వర్లు యాదవ్ అల్లం శ్రీనివాస్ యాదవ్, పాములేటి యాదవ్, అందెల కుమార్ యాదవ్, గిరి యాదవ్, సిరిబోయిన వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొని నూతన గృహప్రవేశం సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి వెంకటరమణ యాదవ్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు

## బిబిపేట్ ఆర్యవైశ్య ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** బతుకమ్మ పండుగ సంబరాలలో భాగంగా బీబీపేట శ్రీ నగరేశ్వర దేవాలయం నందు నూతనంగా ప్రతిష్ఠించబడిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రాంగణంలో బిబిపేట ఆర్యవైశ్య సంఘం , వాసవి క్లబ్ మహిళలు చివరిదైన "అట్ల బతుకమ్మ" సంబరాలు ఆడి పాడి నిమజ్జనం చేశారు. అనంతరం అల్పాహారంతో ముగించారు.

## పిహెచ్ఆర్ ను కలిసిన సంతోష్....

**రాజపేట సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును సోమవారం నాడు రాజపేట మండల బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన మదర్ డైరీ ఎన్నికలలో సంతోష్ గౌడ్ చేసిన కృషిని కొనియాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు....



## కలిసొచ్చిన రిజర్వేషన్లు, తల్లి సర్పంచ్ గా, కుమారుడు వార్డు మెంబర్గా ఏకగ్రీవ ఎన్నిక....



**చింతకాని సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** తెలంగాణలో ఇటీవల ప్రకటించిన రిజర్వేషన్ల ద్వారా ఖమ్మం జిల్లా చింతకాని మండలం లోని రాఘవపురం గ్రామానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన తల్లి కొడుకులు ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లలో ఎస్సీ రిజర్వేషన్ కావడంతో ఆ గ్రామంలో ఉన్న ఏకైక ఎస్సీ మహిళా కుటుంబానికి చెందిన కాంపల్లి కోటమ్మ సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు. నాలుగో వార్డు ఎస్సై జనరల్ కు కేటాయించడంతో ఆమె కుమారుడు దావీదు కూడా ఏకగ్రీవం అయ్యే అవకాశాలు ఉన్నాయి. మరో వార్డు ఎస్సీ రిజర్వ్ అయిన కోటమ్మ కూతురుకు వయసు తక్కువగా ఉండడంతో ఆస్థానం ఏడాది పాటు ఖాళీగా ఉండనుంది. స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్లు కలిసి రావడంతో గ్రామస్తులు కోటమ్మ కుటుంబాన్ని అభినందించారు....

## పడకేసిన పారిశుద్ధ్యం, అవస్థలతో ప్రజలు



**భువనగిరి సెప్టెంబర్ 29. (ఆఖండభూమి న్యూస్):** పారిశుద్ధ్య పనులు పడకేయడంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని గంగసాని పల్లి గ్రామంలో కొన్ని రోజుల నుండి అంతర్గత మురుగు కాలువ రోడ్డుపై ప్రవహిస్తూ, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. విష జ్వరాలు ప్రజ్వరెలుతున్న పట్టించుకునే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోడ్డు మార్గం గుండా ప్రయాణించే ప్రయాణికులు, స్థానికులు పడుతున్న ఇబ్బందులు వర్ణాతీతం. వర్షాకాలం కావడంతో రోడ్డు వెంబడి ప్రయాణించే ప్రయాణికులు, స్థానికులు ముక్కు మూసుకొని ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొని చెప్పారు. వెంటనే మురుగు కాలువ నీరు ప్రవహించిన ప్రదేశంలో బ్లీచింగ్, ఇతర మందులను పిచికారి చేసి, మురుగు కాలువ సజావుగా సాగేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు....

## తెలంగాణ విశ్వవిద్యాలయం సౌత్ క్యాంపస్ విద్యార్థికి గ్రూప్-2 లో ఎక్సైజ్ ఎస్ఐగా ఎంపిక...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ విశ్వవిద్యాలయం, సౌత్ క్యాంపస్ డిపార్ట్మెంట్ ఆఫ్ జియో ఇన్ఫర్మేటిక్స్ విభాగానికి చెందిన ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న కరీంనగర్ జిల్లాకు చెందిన తల్లిదండ్రులు రాధిక -జైపాల్ రెడ్డి కుమార్తె కంకణాల శ్రీజా రెడ్డి కీ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన గ్రూప్- 2 ఫలితాలలో ఎక్సైజ్ ఎస్సైగా గా ఎంపిక కావడం జరిగింది. మొన్న గ్రూప్ - 1ఫలితాలలో సైతం ఎం.పీ.డీ.ఓ గా ఎన్నిక కావడం జరిగింది, ఒకేసారి రెండు ఉద్యోగాలు రావడంతో శ్రీజ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. క్యాంపస్ లోని ప్రశాంతమైన వాతావరణం మరియు అధ్యాపకుల యొక్క సూచనలు , ప్రోత్సాహం తనకు బాగా కలిసొచ్చాయన్నారు .ఈ సందర్భంగా సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ సుధాకర్ గౌడ్, మరియు డిపార్ట్మెంట్ అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు. మొదటి ప్రయత్నంలోనే రెండు ఉద్యోగాలు సాధించడం క్యాంపస్కు గర్వకారణం అన్నారు. విద్యార్థులు ఒక ఉన్నత లక్ష్యంతో ముందుకు వెళితే, ఫలితాలు సాధించవచ్చు అని, విజయం సాధించవచ్చుని, రానున్న రోజులలో సౌత్ క్యాంపస్ లోని విద్యార్థులు ప్రభుత్వ రంగాలలో మరింత స్థిరపడాలని కోరారు ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు, పోటీ పరీక్షల కోసం మరిన్ని సౌకర్యాలను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రర్ సహకారంతో విద్యార్థులకు అందిస్తామన్నారు. సౌత్ క్యాంపస్ అధ్యాపక బృందం , మరియు విద్యార్థులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## షబ్బీర్ అలీ కలిసిన తీగల తిరుమల్ గౌడ్, పట్టణ టౌన్ అధ్యక్షులు సీతారాం మధు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధిసెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల మాజీ జడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్, దోమకొండ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సీతారాం మధు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ ని కలిసి శాలువతో సన్మానించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు జీవో విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గానికి , సోనియా గాంధీ ,రాహుల్ గాంధీకి , ఖర్గే ,పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం....




**ఆలేరు సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** గత శాసనసభ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేస్తున్నారని ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆరోపించారు. సోమవారం నాడు హైదరాబాదులోని తెలంగాణ భవన్లో ఆయన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, దుర్గం చెన్నయ్య, రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ తో కలిసి ఏర్పడి చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనే మహిళలు గొప్ప పండుగ జరుపుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా ఒక్కొక్కరికి రెండు చీరలు నాణ్యమైనవి అందిస్తామని ప్రగల్భాల్ పలికి, రాష్ట్రంలోని మహిళలను ప్రజా ప్రభుత్వం నాని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ఇటీవల జరిగిన మదర్ డైరీ ఎన్నికలలో వచ్చిన నిర్ణయమే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో వస్తుందని హెచ్చరించారు.....

## బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**ఆత్మకూరు ఎం సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ ఎం మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి సోమవారం నాడు యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని బీర్ల నిలయంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఆయన నూతనంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ చేరినారిలో ఓర్సు దుర్గయ్య, సారయ్య, నాగరాజు సాంబ, గణేష్, నవీన్, ప్రవీణ్, మచ్చగిరి, రాజేందర్, శేఖర్, చందు, దాసు, సారయ్య, తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....





అఖండ భూమి
మంగళవారం 30-09-2025

# ఎల్లమ్మ బండలో బతుకమ్మ సంబరాలు...




**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** నియోజకవర్గం 124 డివిజన్ ఎల్లమ్మ బండలో పట్వారి శశిధర్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా తెలంగాణ రాష్ట్ర యంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ హాజరయ్యారు. ఇందులో భాగంగా బతుకమ్మను తీసుకువచ్చి పూజ కార్యక్రమం నిర్వహించి ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఫిసిరీస్ చైర్మన్ మెట్టు సాయికుమార్, సీలింగ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, స్థానిక కార్పొరేటర్ వెంకటేశ్వర్ గౌడ్, మహిళా కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం చైర్మన్ జైపాల్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ సంప్రదాయం గౌరవిస్తూ అందరూ కలిసి ఒకే చోట బతుకమ్మ సంబరాలు చేసుకోవడం చాలా ఆనందం కలిగించిందని అమ్మవారు ఆశీస్సులు అందరిపై ఉంటే ప్రతి సంవత్సరం కూడా ఇంకా ఘనంగా బతుకమ్మ నిర్వహించుకోవచ్చని తెలిపారు.

# దివిస్ సహకారంతో ఆర్వో ప్లాంట్ ప్రారంభం




**చౌటుప్పల్ సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ లో గల తాళ్ల సింగారం, కొత్తపేట కాలనీలలో దివిస్ ల్యాబ్ సహకారంతో (5,36000) తో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి, దిస్ ఇస్ ల్యాబ్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురివి నరసింహ గౌడ్, నాయకులు గుత్తా శ్రీధర్ రెడ్డి, నాయకులు మారుపాక నరసింహా గౌడ్, కోసనమ రామిరెడ్డి, బొంగు మల్లేష్, మందారి మార్క్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తూర్పునూరి శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ, నాయకులు మారుపాక సత్తయ్య, స్వామి, జంగయ్య, కొండాపురం గణేష్, దొనకొండ నరసింహ, బండమీది వెంకటేష్, నల్ల గణేష్, కోతి శ్రీనివాసరెడ్డి, రామస్వామి, పోలేపల్లి ముత్తయ్య, బత్తుల అంజయ్య, సంకబుడ్డి ఐలయ్య, మారుపాక గణేష్, పెద్దగోని నరేష్, తదితరులు పాల్గొన్నారు....

# అమెరికాలో చామలకు ఘన స్వాగతం



**ఆలేరు సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** అమెరికా పర్యటనలో ఉన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి సోమవారం నాడు అమెరికాలోని షార్లెట్ నగరంలో ప్రభాస భారతీయులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పర్యటక రంగాన్ని ప్రపంచ స్థాయికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ చామల తెలంగాణ వాసులు తమ వంతు కృషి అందిస్తే తప్పకుండా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రవాస భారతీయులు, తదితరులు పాల్గొన్నారు....

# స్థానిక సంస్థలలో బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

## పార్టీ శ్రేణులకు క్యామ దశా దిశా నిర్దేశం....



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేశం పార్టీ శ్రేణులకు దశా దిశా నిర్దేశం చేశారు. సోమవారం నాడు రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని షేర్ గుడలో గల సీకే కన్వెన్షన్ హాలులో మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మంచి రెడ్డి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమన్వయ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని పార్టీకి పునర్వైభవం తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# విద్యార్థికి సైకిల్ బహుమానం : టిఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొబ్బల వెంకట్ రామ్ రెడ్డి (టామ్ రెడ్డి)



**చండూరు సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థికి సైకిల్ బహుమానం ఇచ్చిన %ు=% ఫౌండేషన్ చైర్మన్ టామన్న... గుండ్రపల్లి గ్రామ విద్యార్థి కురుపాటి పరుశారం మరియనికేతన్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు ఏడవ తరగతి ఫస్ట్ ఇన్ క్లాస్ వచ్చాడని, అభినందించి రేంజర్ సైకిల్ బహుమానంగా ఇచ్చారు, ఉన్నంత చదువులు చదవాలని మోటివేట్ చేశారు, సైకిల్ కావాలి అని అనగానే వెంటనే ఆ విద్యార్థికి సరే అని చెప్పి ఈరోజు సైకిల్ ఇప్పివడం జరిగింది..

# రైల్వేలో 8,875 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** రైల్వేలో 8,875 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల భారతీయ రైల్వేలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న వారికి శుభవార్త. రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ ఆర్ బి) ఎన్టిపిసి గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ పోస్టుల భర్తీకి షార్ట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మొత్తం 8,875 పోస్టులు భర్తీ చేయనున్నారు. వీటిలో 5,817 గ్రాడ్యుయేట్ పోస్టులు, 3,058 అండర్ గ్రాడ్యుయేట్ పోస్టులు ఉన్నాయి. అభ్యర్థులను సి బి టి-1, సి బి టి -2 పరీక్షల ఆధారంగా ఎంపిక చేస్తారు. దరఖాస్తు తేదీలను ఆర్ ఆర్ బి త్వరలో ప్రకటించనుంది. పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ %ఘఘ.తీతీఎఎస్ర్త.ప్రశీజ.ఱఅ% ను సందర్శించాలని సూచించారు.

# కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసిన శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవి తేజ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** టిజీపిఎస్సి గ్రూప్-1 లో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన కామారెడ్డి జిల్లాలో శిక్షణ డిప్యుటీ కలెక్టర్ గా నియామకమైనా రవితేజ సోమవారం ఉదయం 10:30 గంటలకు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ను మర్యాదపూర్వకంగా కలుసుకుని పూల మొక్కను అందజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో టిప్యం అభ్యర్థులను గెలిపించండి....



ప్రజలను కోరిన సిపిఎం రాష్ట్ర నాయకులు నరసింహ...

**భువనగిరి సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడుతున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ ప్రజలను కోరారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం జనరల్ బాడీ సమావేశం జిఎస్టి ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అక్టోబర్ మాసంలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పిటిసి, సర్పంచ్ ఎన్నికలలో ప్రజా సమస్యలపై నికరంగా పోరాడుతూ, సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న సిపిఎం అభ్యర్థులను గెలిపించుకోవడం ద్వారా గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. అనాజిపురం గ్రామంలో సిపిఎం సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులుగా గెలిచి గ్రామ అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున కృషి చేశారని చెప్పారు. మండలంలోని ఆదర్శమైన క్రమంగా తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ప్రభుత్వం నుండి గ్రామ అభివృద్ధి కోసం అనేక నిధులను తీసుకువచ్చి, గ్రామంలో రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం, ప్రభుత్వ భవనాల నిర్మాణం చేసి, గ్రామ అభివృద్ధిలో కీలక భూమిక పోషించాలని తెలిపారు. మరోసారి గ్రామంలో సిపిఎం అభ్యర్థులను సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులుగా రాజకీయాలకు అతీతంగా ప్రజలందరూ గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మాజీ మండల కార్యదర్శి గొల్లపల్లి కుమార్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, ఒకటవ శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేష్, రెండవ శాఖా కార్యదర్శి కడారి కృష్ణ, నాయకులు ఎండి జాంగిర్, ఏదునూరి జమ్మయ్య, గంగన బోయిన బాల నరసింహ, మచ్చపతి బాలయ్య, గంగన్నబోయిన పాండు, పిట్టల వెంకటేశం, బోల్లపల్లి స్వామి, తోటకూర మల్లేశం, బొల్లేపల్లి పరమేష్, మైలారం శివి, బొల్లేపల్లి కిషన్, ప్రవీణ్, ఎండి ముస్తఫా, ఎండి రఫీక్, రషీద్, గంగనబోయిన రాజు, బాలకృష్ణ, రాయపురం సురేష్, బరిగల నవీన్, పిట్టల శ్రీశైలం, మావురం కృష్ణ, బొల్లేపల్లి ప్రణయ్, గంగాదారి గణేష్, బాణుప్రకాష్, తదితరులు పాల్గొన్నారు....

# ప్రకృతితో మానవ అనుబంధాన్ని గుర్తుచేసే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ:




గోదావరి అంజిరెడ్డి

శేరిలింగంపల్లి సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్): ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భీమని విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని గుర్తుచేసే వినూత్నమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు,భక్తి, భయం మొదలైన అంశాలన్నింటినీ పాట రూపంలో ఆలపించే అద్భుత ఘట్టం బతుకమ్మ సొంతమన్నారు. ఈ పండుగ ఎలా మొదలైందో చెప్పడానికి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ బతుకమ్మ అంటే తెలంగాణ అస్తిత్వం అనడంలో మాత్రం అతిశయోక్తి లేదన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలకు నిర్వాహకురాలు భీమని విజయలక్ష్మి పసుపు కుంకుమలతో పాటు చీరలను వాయినంగా అందజేశారు. తన ఆహ్వానాన్ని మన్నించి పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ నాయకురాళ్లు రాధ మూర్తి, పద్మ, రేణుక, గాయత్రి, మహేశ్వరి, కాంచన కృష్ణ, వినీత సింగ్, స్నిగ్ధతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బస్టాండ్ వెంటనే నిర్మించాలని తాండూర్ మండల తాసిల్దారుకు వినతి



**బెల్లంపల్లి సెప్టెంబర్ 29(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రంలోని ఐబి చౌరస్తాలో ప్రజలకు కనీసం బస్టాండ్ సౌకర్యం లేకపోవడం వలన చాలా ఇబ్బంది పడుతున్నారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి కొండు బానేష్ మాట్లాడుతూ..గత కొన్ని సంవత్సరాల నుండి మండల కేంద్రంలోని ప్రజలు ప్రయాణం కోసం వేచి చూచే సమయంలో నిలువ నీడలేక ఎదురుగా వ్యాపార సముదాయాల వద్ద హోటల్ ముందు రోడ్డు మీద నిల్చోని ఉండవలసిన పరిస్థితి.ప్రతిరోజు వేలమంది ప్రజలు ప్రయాణం చేస్తుంటారు.విద్యార్థులు, చిన్నపిల్లలు వర్షాకాలం కూర్చోవడానికి కూడా ఎక్కడెక్కడ కూర్చోవాలని విద్యార్థులు తెలియక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వాలు మారిన కనీసం విద్యార్థులకు ప్రజలకు బస్టాండు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. అలాగే సులాబ్ కాంప్లెక్స్ నిర్మించాలని, మహిళలు నానా ఇబ్బంది పడుతున్నారు.ఒకరోజు ఒక మహిళ అటు ఇటు తిరిగి మరుగుదొడ్లు లేకపోవడంతో భగత్ సింగ్ భవన్ లోని ఆవరణలోకి వెళ్లడం జరిగినదని తాండూర్ మండల తాసిల్దార్ జ్యోత్స్న సానుకూలంగా స్పందించారు. ఇప్పటికైనా ప్రజల కష్టాలను దృష్టిలో పెట్టుకొని బస్టాండ్.మరుగుదొడ్లు (సులబ్ కాంప్లెక్స్) నిర్మాణం చేపట్టాలని అధికారులను ప్రజా ప్రతినిధులను చొరవ తీసుకోవాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భయ్యా మొగిలి ఏఐటియుసి గోలేటి బ్రాంచ్ ఉపాధ్యక్షులు నరాల ప్రహ్లాద్ సిపిఐ తాండూర్ మండల సహాయ కార్యదర్శి వాసాల నాగరాజు సిపిఐ తాండూర్ మండల ఆర్గనైజరీ సెక్రెటరీ,పట్టి శంకర్ సిపిఐ తాండూర్ మండల కోశాధికారి,ఎడ్ల గోపాల్ సిపిఐ నీలాయపల్లి గ్రామ కార్యదర్శి, ఎలిగేటి భీమేష్ సిపిఐ బోయపల్లి గ్రామ కార్యదర్శి,కొండు సాయి కుమార్ సిపిఐ చంద్రపల్లి గ్రామ కార్యదర్శి,కురిసింగ తిరుపతి సిపిఐ మాదారం 3 ఇంక్లైన్ గ్రామ కార్యదర్శి,మీసాల సన్యాసి సిపిఐ ఇప్పం పేట గ్రామ సహాయ కార్యదర్శి, కరవేనా కళ సిపిఐ తాండూర్ గ్రామ కోశాధికారి పుప్పాల అంజయ్య,పులగం శంకర్.కమ్మరి చంద్రయ్య,గొల్ల భీమయ్య,నశిర్,వి.సత్తయ్య,అధికారులు తదితరులు పాల్గొన్నారు...

# అయ్యప్ప నగర్ కాలనీలో బతుకమ్మ వేడుకలు



**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో సోమవారం నాడు అయ్యప్ప నగర్ కాలనీ వాసులు బతుకమ్మ పండుగ ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది మరియు అమ్మవారు శ్రీ సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం అమ్మవారు భక్తులకు శ్రీ సరస్వతి మాత అవతారం లో దర్శనం ఇచ్చారు. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ఉదయం, సాయంత్రం వేళల్లో అర్చకులు అభిషేకం, అర్చన తదితర పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో అమ్మవారు మూల నక్షత్రం రోజున శ్రీ సరస్వతి అవతారంలో కనిపించారు. జ్ఞానానికి అధిష్టాన దేవత సరస్వతి అమ్మవారు. బ్రహ్మ చైతన్యంతో హంస వాహనాన్ని అధిష్టించి ఉంటారు. ఈశ్వరునికి పాదుకాంత దీక్ష ఇచ్చి చతు షష్ఠి కళల్ని అనుగ్రహించింది అమ్మవారు. సంగీత రస స్వరూపం అయిన నెమలి వాహనంగా దవళ వర్ణ వస్త్రాలను ధరించి, అక్షరాలను, వీణను రెండు చేతులతో ధరించి చందన చర్చితమైన దేహంతో దర్శనం ఇస్తారు. శ్రీ సరస్వతి దేవి సకల ప్రాణుల నాలుకపై ఈ వాగ్దేవత నివసిస్తారని శృతులు చెబుతాయి. సరస్వతి దేవిని అర్చిస్తే అజ్ఞాన అంధకారం తొలగిపోతుంది. బుద్ధి వికసిస్తుంది. త్రిశుద్ధి రూపాలలో ఈ అమ్మవారు మూడవ శక్తి రూపం. సరస్వతి దేవత విద్యార్థుల పాలిట కల్పవల్లి. పెసర పప్పు పాయసం నైవేద్యం గా నివేదించారు. సరస్వతి దేవిని భక్తి శ్రద్ధలతో ఆరాధించడం ద్వారా అజ్ఞానం, అంధకారం తొలిగిపోయి మాటల సామర్థ్యం, కలల్లో నైపుణ్యం హృదయంలో స్వచ్ఛత కలుగుతాయి. విద్యార్థులకు పరీక్షల్లో విజయం, కళాకారులకు సృజనాత్మకత, భక్తులకు మధురమైన వాక్ శుద్ధి ని సరస్వతి అమ్మవారు ప్రసాదిస్తుందని అర్చకులు నంబి మహేష్ గురూజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప నగర్ మహిళలు చిన్నారులు కాలుని పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి

## సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు....



**భువనగిరి సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 31 అర్జీలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా రెవెన్యూ అదలం కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అధనం కలెక్టర్ భాస్కర్ రావు లకు అందజేశారు. ఈ ఫిర్యాదులలో రెవిన్యూ శాఖకు చెందినవి 25, జిల్లా పంచాయతీ, మున్సిపాలిటీ, సర్వే ల్యాండ్, హౌసింగ్, వైద్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ శాఖలకు ఒక్కొక్కటి చెప్పున వచ్చాయని తెలిపారు. లబ్ధిదారుల సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులు సూచించారు....

# భీంగల్ ఎక్సైజ్ శాఖ సిఐ ఆధ్వర్యంలో దరఖాస్తు స్వీకరించడంజరిగింది



**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 29 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ ఎక్సైజ్ శాఖ సిఐ వేణుమాధవ్ తెలిపిన వివరాలు సోమవారం నాడు వైన్స్ షాపులకు దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని తెలిపారు 2025 27 ఎక్సైజ్ పాలసీ కోసం సోమవారం నాడు సిరికొండ మండలం మైలారం గ్రామంలోని గెజిట్ %నూ.చీశీ.ఛ్దీదీ%091 కోసం గినిజుపల్లి ధన శ్రీనివాస్ రావు మొదటి దరఖాస్తును స్వీకరించారు. నిజామాబాద్ జిల్లాలోని 102 వైన్స్ షాపులకు ఇది మొదటి దరఖాస్తు. అని భీంగల్ సిఐ వేణుమాధవ్ తెలిపారు ఈ దరఖాస్తును 18 అక్టోబర్ వరకు సుభాష్ నగర్‌లోని నిజామాబాద్ జిల్లా నిషేధ మరియు ఎక్సైజ్ కార్యాలయంలో స్వీకరిస్తారు. ఏవైనా ప్రశ్నలు ఉంటే ఇచ్చిన నంబర్లకు సంప్రదించాలని భీమ్గల్ సీఐ వేణు మాధవ్ టెండర్దారులకు ఏదైనా డౌట్ ఉంటే కాల్ చేసి తెలుసుకోవాలని సూచించారు 8712658976 లేదా 83090 45846 నంబర్లలో సంప్రదించవచ్చు.

# ముగ్గురు పిల్లల జీవోను ఎత్తివేయాలి....

## సిపిఐ జిల్లా నాయకులు వెంకటేష్ డిమాండ్.....




**ఆలేరు సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలలో ముగ్గురు పిల్లలు ఉన్న అభ్యర్థులకు కోటికి అనర్హులనే గతంలో ప్రభుత్వం తెచ్చిన జీవోను వెంటనే ఎత్తివేయాలని సిపిఐ జిల్లా నాయకులు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం స్థానిక సంస్థలు జరుగుతున్న వేళ, ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అడవులనే గత జీవోను వెంటనే ఎత్తివేసి, స్థానిక సంస్థలలో పోటీ చేసేందుకు ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని కోరారు. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు లేని జీవో కేవలం స్థానిక సంస్థల వారికే పరిమితం చేయడం ప్రభుత్వానికి తగదని అన్నారు. ప్రస్తుతం దేశ జనాభా పెరుగుదల కోసం చర్యలు చేపట్టిన ప్రభుత్వాలు ఈ జీవమును వెంటనే రద్దుచేసి, స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి ఒక్కరికి పోటీ చేసే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.....

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**భువనగిరి సెప్టెంబర్ 29. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలంలోని వనపర్తి గ్రామంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం నాడు జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇంద్ర నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన షేక్ షన్ను అనే ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారి ఇంటి నిర్మాణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ను మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ షానూర్ శాలువాలతో సన్మానించారు....

